నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 24, మే 2023 16 పేజీలు



## ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన మంత్రి హరీష్‌రావు

- జూన్ 2 నుండి గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేసుకోండి
- టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులకు మంత్రి ఆదేశాలు



16 లో..



# అనుకున్నది సాధించిన జెపిఎస్‌లు

## సర్వీస్ క్రమబద్దీకరణకు ప్రభుత్వం నిర్ణయం

### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1281 మందికి ప్రయోజనం




నడిగూడెం, ప్రభాతవార్త : ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా నియమించబడ్డారు. మూడు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ అవ్వగానే సర్వీస్ క్రమబద్ధీకరిస్తామని నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొన్నది. ఆ తరువాత మరో సంవత్సరం ప్రొబేషన్ పీరియడ్ ప్రభుత్వం పెంచినప్పటికీ ఓపిక పట్టారు. నాలుగు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ సర్వీస్ క్రమబద్ధీకరించచక పోవడంతో ఆందోళనకు దిగారు. ప్రభుత్వ హామీ అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపిస్తూ వెంటనే సమస్యలు పరిష్కరించాలని జెపిఎస్‌లు ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చారు. గ్రామ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయిలో దశల వారీగా ఆందోళనలు చేపట్టారు. చివరగా ఏప్రిల్ 28 నుండి మే 13 వరకు 16 రోజులు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె కాలంలో ప్రభుత్వం బెదిరింపు చర్యలకు పాల్పడినప్పటికీ

2లో...

# పదవులు కాదు ప్రజాసేవే ముఖ్యం

- కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు
- రాబోయే ఎన్నికలకేనా భారీ బల ప్రదర్శన
- బలం ఉన్నవారినే విజయం వరిస్తుంది
- జనసంద్రంగా మారిన ఉదయ సముద్రం ప్రాంగణం
- పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా కోమటి రెడ్డి పుట్టినరోజు వేడుకలు
- భారీ ర్యాలీలో పాల్గొన్న వేలాదిమంది కార్యకర్తలు
- కాబోయే ముఖ్యమంత్రిగా కోమటిరెడ్డిని పిలుచుకున్న కాంగ్రెస్ శ్రేణులు
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరు
- త్వరలో నల్లగొండలో ప్రియాంక గాంధి బహిరంగ సభ
- స్టార్ క్యాంపెయినర్ భువనగిరి ఎంపి కోమటిరెడ్డి



నార్కట్‌పల్లి, ప్రభాతవార్త : తనకు పదవులు కాదు ప్రజాసేవే ముఖ్యమని, ప్రజల ఆకాంక్షలకు తగినట్లుగా తాను నడుచుకుంటానని , రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని భువనగిరి పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని తన స్వగ్రామమైన బ్రాహ్మణ వెల్లెంలలో వేలాది మంది పార్టీ శ్రేణుల సమక్షంలో తన పుట్టిన రోజు వేడుకలను ఇంతరవకూ ఎన్నడూ లేని విధంగా ఘనంగా జరుపుకున్నారు. గత మూడు రోజులుగా వేడుకల ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించిన మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో భాగంగా హైద్రాబాదు నుండి నార్కట్‌పల్లికి చేరుకున్న ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి దాదాపు 30000 వేల మంది కార్యకర్తల ఘన స్వాగతం పలికి భారీ ర్యాలీని

2లో...

## స్వామి వారికి కొట్టే కొబ్బరికాయలు

# స్వామి వారికి కొడుతున్నారా .. అమ్ముకుంటున్నారా ..?

- ఇవన్నీ సమస్యలు పట్టించుకునేది ఎవ్వరూ ..?
- భక్తుల అనుమానాలు తీర్చేదెవరూ ..?



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాద్రాద్రి పుణ్యక్షేత్రంలో స్వామి వారికి భక్తులు తమ మొక్కులు నెరవేర్చుకోవడానికి కొబ్బరికాయ కొట్టి స్వామి వారికి మొక్కుకోవడం ఆనవాయితీ. అయితే ప్రస్తుతం ఆలయ పునఃనిర్మాణం తరువాత యాదాద్రి ఆలయంలో స్వామి వారి మొక్కులు నెరవేర్చుకోవడానికి ఆలయ అధికారులు కొండపైన పాత పుష్కరిణీ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో టెంకాయ కొట్టే విధంగా ఏర్పాటు చేశారు. అయితే దర్శనానికి వచ్చే భక్తులకు ఈ విషయం తెలవక క్యూలైన్‌లో వెళ్ళే సమయంలో కొండపైన బస్టాండ్‌లో టెంకాయలు కొనుక్కుని క్యూలైన్‌లో

2లో...

## స్వామి వారికి కొట్టే కొబ్బరికాయలు

మొదటి పేజీ తరువాయి



వెళ్తారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్ సిబ్బంది వారిని ఆపి పైన ఆలయం దగ్గర కొబ్బరికాయ కొట్టడానికి వీలు లేదని వాళ్లకు సమాధానం చెప్పి క్యూలైన్‌లో వెళ్తున్న వాళ్ళ నుండి కొబ్బరికాయలు తీసి పక్కన పెడతారు. తిరిగి వచ్చి మీరు ఈ టెంకాయలు స్వామి వారికి పక్కనే ఉన్న ఆంజనేయ స్వామి గుల్లో కొట్టాలని చెబుతారు. భక్తులు శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శనం అయిపోయిన తరువాత చాలా మంది కొబ్బరికాయలు కొట్టకుండానే మర్చిపోయి తిరిగి ఇంటికి వెళ్ళి పోతున్నారు. ఈ క్రమంలో క్యూలైన్‌లో ఆలయానికి వెళ్ళే దారిలో బస్టాండ్ దగ్గర దర్శనం లైన్‌లో ఒకసారి తూర్పు రాజగోపురం దగ్గర క్యూలైన్‌లో ఒకసారి ఎస్పీఎఫ్ సిబ్బంది ఆలయ అధికారులు భక్తులు తీసుకొస్తున్న కొబ్బరికాయలను తీసి పక్కన పెట్టిన కొబ్బరికాయలు భక్తులకు వదిలి వెళ్లగా ప్రతి శని, ఆదివారాల్లో మరియు మిగతా రోజులలో కూడా కుప్పలు కుప్పలుగా ఉంటున్నాయి. అయితే ఈ కొబ్బరికాయలు ఆలయ అధికారులు చెప్తున్న ప్రకారం ఈ టెంకాయలను కొట్టకుండా కొందరు వ్యక్తులు వాటిని తీసుకెళ్ళి మళ్ళీ అమ్ముకుంటున్నారని భక్తులు ఈ విధంగా అమ్ముకోవడం పట్ల భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఇలాంటి విషయాలపై ఆలయ అధికారులు చొరవ తీసుకుని భక్తులకు వారి మొక్కులు నేరవేర్చుకొని కొబ్బరికాయలు స్వయంగా భక్తులే కొట్టే విధంగా వారికి ఆలయ క్యూలైన్‌లకు పక్కనే ఏర్పాటు చేస్తే బాగుంటుందని భక్తులు కోరుకుంటున్నారు. లేదంటే ఇలాంటి దళారులు భక్తుల నుండి కొబ్బరికాయలు తీసుకుని అమ్ముకోవడంతో వాళ్ళ మొక్కులు నెరవేరట్లేదని భక్తులు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఇలాంటి విషయాలను ఆలయ అధికారులు వెంటనే పట్టించుకొని ఇలాంటి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.



## అనుకున్నది సాధించిన జెపిఎస్‌లు

మొదటి పేజీ తరువాయి

ఎక్కడా జంకకుండా ధైర్యంగా ముందుకు సాగారు. ఉద్యోగాల నుండి తొలగిస్తామని నోటీసులు జారీ చేసినప్పటికీ మొక్కవోని ధైర్యంతో ఆందోళనలు కొనసాగించారు. ఎట్టకేలకు అనుకున్నది సాధించారు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు. ముఖ్యమంత్రి కెసిఆర్ జేపీఎస్‌ల సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తామని సోమవారం హామీ ఇచ్చారు. ఈ మేరకు కమిటీని ఏర్పాటు చేయాలని పంచాయితీరాజ్ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1281 మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పనిచేస్తున్నారు. 175 మంది అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు. ప్రభుత్వం మాత్రం జేపీఎస్‌ల సర్వీస్ క్రమబద్ధీకరిస్తామని ప్రకటించడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1281 మందికి లబ్ది చేకూరనుంది. సూర్యాపేట జిల్లాలో 327 జూనియర్ పంచాయితీ కార్యదర్శులు 47 మంది అవుట్ సోర్సింగ్ కార్యదర్శులు ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 649 మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, 75 మంది అవుట్ సోర్సింగ్ కార్యదర్శులు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 305 మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, 53 మంది అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు. గత నాలుగేళ్లుగా గ్రామాల్లో ఉన్నత సేవలు అందిస్తున్న జేపీఎస్‌ల శ్రమకు ఫలితం దక్కింది. నిరవధిక సమ్మెకు దిగిన సమయంలో ఒక దశలో ఆందోళనకు గురయ్యారు. ప్రభుత్వ హెచ్చరికలు, నోటీసుల నడుమ ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ చివరకు ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మె విరమింపజేయగా మే 14న తిరిగి విధుల్లో చేరారు. సమస్య పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలుకు ముఖ్యమంత్రి కీలక నిర్ణయం చేయడం పట్ల పంచాయితీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారి సర్వీస్ క్రమబద్ధీకరణకు విధి, విధానాలు ఖరారు చేయాలని సీఎం కెసిఆర్ పంచాయితీరాజ్‌శాఖ ఉన్నతాధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. అంతే కాకుండా వారి పనితీరు మదింపు చేయడానికి జిల్లా స్థాయిలో కలెక్టర్‌ల ఆధ్వర్యంలో కమిటీలు వేయాలని సీఎం ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీస్), జిల్లా ఫారెస్టు అధికారి, జిల్లా ఎస్పీ లేదా డిసిపి సభ్యులుగా ఉంటారు. రాష్ట్ర స్థాయి నుండి కార్యదర్శి స్థాయి, హెచ్‌వోడి స్థాయి అధికారి పరిశీలకుడిగా ఉంటారు. అదే విధంగా రాష్ట్ర స్థాయిలో పంచాయితీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమిస్తారు. జిల్లా స్థాయి నుండి వచ్చిన ప్రతిపాదనలు రాష్ట్ర స్థాయి కమిటీ పరిశీలించి సీఎస్‌కు నివేదికను అందజేస్తారు. ఈ ప్రక్రియ సాధ్యమైనంత తొందరలో పూర్తి చేస్తే జేపీఎస్‌లు సర్వీస్ క్రమబద్ధీకరణ ఆర్డర్స్‌ను పొందవచ్చు. భారతదేశంలో సహజంగా కమిటీలు వేస్తుంటారు. సమస్యల పరిష్కారానికి వేసే కమిటీలు కాలయాపనకు దారి తీస్తాయని అంటుంటారు. అలా కాకుండా ప్రక్రియను వేగవంతం చేసి నివేదికను త్వరగా ప్రభుత్వానికి పంపి సమస్య పరిష్కరిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా ఉన్నత చదువులు చదువుకున్న వారు ఎక్కువగా ఉన్నారు. ఈ నేపథ్యంలో వారి అర్హతలను గుర్తించి సర్వీస్ క్రమబద్ధీకరణ ఆర్డర్స్‌ను వెంటనే జారీ చేస్తే ప్రయోజనం కలుగుతుందంటున్నారు. ఇదిలా ఉండగా జెపిఎస్‌లను2 2019, ఏప్రిల్‌లో ఎంపిక చేశారు. మూడేళ్ల కాంట్రాక్టును 2021లో నాలుగేళ్లకు పెంచారు. 2023, ఏప్రిల్ 11న కొంత మంది నాలుగేళ్లు, మరికొంత మంది మూడేళ్ల సర్వీస్‌ను పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో ఎక్కడా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించకుండా సమస్య పరిష్కారానికై జేపీఎస్‌లు ఉద్యమించారు. ఎట్టకేలకు వారి న్యాయమైన సమస్య పరిష్కారానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో వారు మరింత ఉత్సాహంతో పనిచేయనున్నారు. జేపీఎస్‌ల నియామకం తరువాతే గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయి. అంతకు ముందు మూడు, నాలుగు గ్రామాలకు ఒక పంచాయితీ కార్యదర్శి ఉండేవారు. పనుల నిర్వహణలో జాప్యం జరిగేది. జనం ఇబ్బంది పడ్డారు. జేపీఎస్‌లను అన్ని గ్రామాల్లో నియమించడంతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పనుల్లో జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నారు. గ్రామాలకు అవార్డులు రావడంలో ప్రధాన భూమిక వహిస్తున్నారు. సర్వీస్ క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం హామీ ఇవ్వడంతో జేపీఎస్‌లు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల సీఎం కెసిఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు.

## ఘనంగా ఎంపి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు



**కట్టంగూర్, మే 23 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కట్టంగూర్‌లో మంగళవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, ఓబిసి సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు ముశం రవికుమార్, డిసిసి జిల్లా కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెరుకు సైదులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, సీనియర్ నాయకులు చింత వెంకటేశ్వర్లు, అమరోజు నర్సింహ, జంజిరాల వెంకన్న, కొంపెల్లి యాదయ్యగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, యర్కల లక్ష్మీనారాయణగౌడ్, కాపుగంటి గోపి, ఊట్కూరి శ్రీను, పొడిచేటి శ్రీకాంత్, కానుగు లక్ష్మీనారాయణ, ఐతగోని మల్లికార్జున్, నిమ్మనగోటి సాయి, కాపుగంటి నరేష్, మైనం దేవేందర్, పొడిచేటి సైదులు, పెద్ది రాంబాబు, శిగ మధు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి



**హాలియా, ప్రభాతవార్త. మే 23:** ప్రతి ఒక్కరూ పేపర్ బ్యాగ్స్, జ్యూట్ బ్యాగ్స్ వాడాలని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. మంగళవారం హాలియా4, కొత్తపల్లి, పంగవానికుంట అంగన్‌వాడీ 1 కేంద్రంలో పర్యావరణపై తల్లులకు సమావేశం ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల చెరువుల, నదులు కలుషితమవుతున్నాయని కలుషితమైన నీరు, ప్లాస్టిక్ కవర్స్ వాడకం వల్ల క్యాన్సర్ ఫ్లూ అనేక రకాలైన వైరస్‌ల బారిన పడడం జరుగుతుందన్నారు. రోజు రోజుకు నీటి నిలువలు భూగర్భ జలాలు తగ్గిపోతూన్నాయని ప్రతి ఒక్కరూ వర్షపు వాటర్ కొరకు హార్వేస్టర్ ఏర్పాటు చేసుకోవాలని దీని వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ కాకునూరి విజయ, గోవిందమ్మ, నాగజ్యోతి, మంగమ్మ, ఏడబ్ల్యూహెచ్ మంగమ్మ, మహిళలు, గ్రామ పెద్దలు, బాలురు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదికి 200 రోజులు ఉపాధి పనులు కల్పించాలి

*మునగాల, మే 23 ప్రభాతవార్త*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేసిన కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముల్కలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేసే ప్రదేశాన్ని సందర్శించి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి గ్రామంలో గత మూడు నెలలుగా పనులు చేస్తున్న కూలీలకు వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమయ్యారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 రోజులు పనిదినాలు కల్పించి రోజు వారీ వేతనం రూ. 600 చెల్లించాలన్నారు. వ్యవసాయ రంగంలో యంత్ర పరికరాల వినియోగంతో రోజు రోజుకు పనిదినాలు తగ్గిపోవడంతో వ్యవసాయ కూలీలకు చేతి నిండా పని లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారన్నారు. ఉపాధి హామీ పథకంలో పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. సౌకర్యాల అమలులో మండలంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. ఉపాధి హామీ చట్టరక్షణకు కూలీలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వెంటనే పెండింగ్ వేతనాలు, కనీస సౌకర్యాలు కల్పించాలని లేని పక్షంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆరె రామకృష్ణారెడ్డి, వెంపటి పరశురాములు, నలమాద కృష్ణయ్య, బొల్లం భిక్షం, ఉపాధి మేట్‌లు తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ ఉస్తేలా వీరారెడ్డి విగ్రహావిష్కరణ, బహిరంగ సభను విజయవంతం చేయాలి

*కోదాడ రూరల్, మే 23 ప్రభాతవార్త*

ఈ నెల 25న చింతలపాలెం మండలంలో జరుగు తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ అమరజీవి ఉస్తేల వీరారెడ్డి విగ్రహా విష్కరణ అనంతరం జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం భూపేష్ భవన్‌లో జరిగిన నియోజకవర్గ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద రైతు కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు పార్టీ సిదా ్ధంతాలకు కట్టుబడి సాయుధ పోరాటం నుండి మరణించేంత వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజా ప్రతినిధిగా, కమ్యూనిస్టు పార్టీ ముఖ్య



నాయకుడిగా ఆ ప్రాంత రైతులకు, పేద ప్రజలకు అండగా ఉంటూ వందల ఎకరాలను పంచిపెట్టి ఆ ప్రాంతం అభివృద్ధి కోసం తన ప్రాణాలను పణ ంగా పెట్టి సమరశీల పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకుడని వారి ఆశయాలను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకుని ఎర్రజెండాను మోస్తూ ముందుకు సాగాలని తెలి పారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, కార్యవర్గ సభ్యులు కూనంనేని సాంబశివరావు, పల్లా వెంకట్‌రెడ్డి, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్‌లు పాల్గొంటా రని తెలిపారు. ఈ సభకు వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు మేకల శ్రీనివాస్, మండవ వెంకటేశ్వర్లు, బత్తినేని హనుమంతరావు, బద్దం కృష్ణారెడ్డి, షేక్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## భయమెరుగని పాత్రికేయుడు సామ లింగమూర్తి కి ఘన నివాళులు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన దిశ విలేకరి సామ లింగమూర్తి ఇటీవల గుండెపోటుతో మరణించారు. మంగళవారం ఓదెల ప్రెస్ క్లబ్ కార్యవర్గం పోత్కపల్లి లోని కార్యాలయంలో సమావేశమై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా పలువురు విలేకరులు మాట్లా డుతూ..... లింగమూర్తి తమకు గల అను బంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన భయం ఎరుగని పాత్రికేయుడని, మండలంలో పలు ప్రజా సమస్యలను, అధికారుల అవినీతి, బాధ్యత రాహిత్యాన్ని అనేక సందర్భాల్లో వార్త రూపంలో ప్రచురించి ప్రజల మన్ననలను పొందాడని వారు కొనియాడారు. ఆయన ఆకస్మిక మరణం స్థానిక ప్రజలకు సైతం తీరని లోటని ఆవేదన వ్యక్తం



చేశారు. కుటుంబ జీవితాన్ని సైతం పణంగా పెట్టి రెండున్నర దశాబ్దాల కాలం పాటు జర్నలిస్ట్‌గా వృత్తిని నిర్వహిస్తూ, నిస్వార్ధంగా ప్రజా సమస్యలపై పనిచేస్తూ అత్యంత పేదరికంలో ఆయన కుటుంబ జీవనం కొనసాగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రభుత్వం తగు సాయాన్ని అందజేసి లింగమూర్తి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అంతిమ క్షణం వరకు వృత్తి నిబద్ధతతో పనిచేస్తూ స్థానిక ప్రజల సమస్య సాధన కోసం పోరాడిన ఆయనకు నివాళులు అర్పించమే కాకుండా, ఆయన నిరుపేద కుటుంబానికి సైతం స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆత్మీయులు, అధికారులు అందరూ అండగా నిలిచి సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల వీరేశం, కార్యదర్శి పరిపాటి దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగ మహేష్, ఉపాధ్యక్షులు మహమ్మద్ షబ్బీర్, కోశాధికారి బండారి వినోద్, సలహాదారులు పని సుదర్శన్, మారం తిరుపతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు అంబాల కుమార్, క్యాతం రమేష్ రమేష్, సల్వాల ప్రశాంత్, తాళ్ళపల్లి రాజేందర్, కుమార్ లు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల పనిదినాలు పెంచాలి

*నడిగూడెం, మే 23 ప్రభాతవార్త*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక కూలీల పనిదినాలను 200 రోజులకు పెంచాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. పనిదినాలు 200లకు పెంచి పెరిగిన ధరలకను గుణ ంగా వేతనాలు రూ. 600 ఇవ్వాలన్నారు. ప్రస్తుతం రోజుకు రూ. 100 వరకే వేతనం వస్తుందని, దీంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స ంవత్సరంలో 200 పనిదినాలు కల్పిస్తే ఆర్థికంగా బలపడే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం పనులు లేక గ్రామాల్లో కూలీలు ఖాళీగా ఉంటున్నందున పనిదినాలు, వేతనం పెంచితే ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిదినాలు పెంచకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. పనుల వద్ద కూలీలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## రూ.5 వేలు ఆర్థిక సహాయం

*నడిగూడెం, మే 23 ప్రభాతవార్త*

మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన బి. ఆదిలక్ష్మి ఇళ్లు



మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. ఇంట్లోని వస్తువులన్నీ బుగ్గిపాలయ్యాయి. స్పందించిన తెలంగాణ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. భాదితురాలికి రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని, దళిత బంధు పథకాన్ని భాదితురాలికి వర్తింపజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోలి సునీత వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, బిసి సంఘం నాయకులు రాజశేఖర్, వెంకన్న, మహేష్, ఎల్లయ్య, శేఖర్, లలిత, రామాంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లను నిర్మించుకోవాలి

*నడిగూడెం, మే 23 ప్రభాతవార్త*



మండలంలోని వల్లాపురం గ్రామంలో మంగళవారం ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాల్లో భాగంగా పారిశుద్య పనులు చేపట్టారు. ప్రతి ఒక్కరు ఇళ్లలో మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ హౌజ్ కలిగిన మూడు ఇళ్లను గుర్తించారు. వారం రోజులుగా పారిశుద్య కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేశామని సర్పంచ్ పేర్కొన్నారు. కొత్తగా మరుగుదొడ్లు నిరి ్మంచుకుంటే ఈజీఎస్ కింద నిధులు మంజూరు అవుతాయన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారంతో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, పంచాయితీ కార్యదర్శి సిహెచ్. అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చెక్కుల పంపిణీ

*మునగాల, మే 23 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నేడు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి పథకాలకు సంబంధించి మంజూరైన చెక్కులను బుధవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే బొల్ల ్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ జవహర్‌లాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, లబ్దిదారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

*నడిగూడెం, మే 23 ప్రభాతవార్త*



మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉచిత రొమ్ము, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆరోగ్యం పట్ల సందేహాలను నివృతి చేసుకోవాలన్నారు. మహిళలకు ప్రత్యేకంగా 57 రకాల ఉచిత రక్త, మూత్ర పరీక్షలు ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాయన్నారు. మహిళలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాగమౌనిక, రత్నమేరి, కళావతి, విజయ్‌కుమార్, మహేష్, శైలజ, రమాదేవి, జ్యోతి, శ్రీదేవి, మహేశ్వరి, గీత, పద్మావతి, రాధ, కిరణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిలుల్ల వసూళ్లపై దృష్టిసారించాలి

*నడిగూడెం, మే 23 ప్రభాతవార్త*



నెలవారీగా విద్యుత్ వినియోగదారులు చెల్లించే బిల్లులతో పాటు బకాయిలపై కూడా విద్యుత్ సిబ్బంది దృష్టిసారించాలని సూర్యాపేట జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈ సిహెచ్. పాల్‌రాజు అన్నారు. స్థానిక విద్యుత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో రావాల్సిన బిల్లులు, బకాయిల వివరాల జాబితా ప్రకారం నిర్ణయించిన గడువులోగా వసూలు చేయాలన్నారు. వినియోగ దారులు కూడా విద్యుత్ అధికారులు, సిబ్బందికి సహకరించాలన్నారు. అవసరమున్న గ్రామాలకు విద్యుత్ స్తంభాలు, మెటీరియల్‌ను ఎప్పటికప్పుడు సరఫరా చేసు ్తన్నామన్నారు. ఈ విషయంలో ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. ఈదురుగాలులకు జిల్లాలోని పలు మండలాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్దరించామన్నారు. ప్రస్తుతం ఈదురుగాలులు వస్తున్న నేపథ్యంలో సిబ్బంది అందుబాటులో ఉండి వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులుకలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. సమస్యలుంటే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మునగాల ఏడీఈ రవికుమార్, నడిగూడెం ఏఈ సైదా తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర అనాధాశ్రమంలో అన్నదానం

*మునగాల, మే 23 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాధా వృద్దాశ్రమంలో హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ మాచవరం గ్రామానికి చెందిన గూడెపు గురుమూర్తి విజయలక్ష్మి దంపతుల మనవడు పృధ్వీ రెండవ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ పిలుపు మేరకు ఇందిరా అనాధాశ్రమంలో ఉన్న వృద్దులు, మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. ఈ సందర ్భంగా దాత గురుమూర్తి మాట్లాడుతూ తమ మనవడు పుట్టిన రోజు వేడుకలను ఆశ్రమంలో నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఇలా ప్రతి ఒక్కరు స్పందించి సాధ్యమైన సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్, మే 23 ప్రభాతవార్త



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజనేయసా ్వమి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు నాళం నరేందర్, సరస్వతి, కాటేపల్లి సూర్యనారాయణ, పద్మావతి, భాస్కర్, దుర్గా మహేశ్వరి, గౌతమ్ రాజు, అరుణ్ రాజు, రంజిత్, రామారావు, రజని, లక్ష్మి, నరసింహా, దుర్గా భవాని, కిరణ్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ వారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, మే23, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో రూ. 15లక్షలతో నిర్మించనున్న పలు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళవారం రోజున నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి పెద్దలా ప్రతీ ఇంటికి, ప్రతీ గ్రామానికి సంక్షేమ పథకాలను అందిస్తున్న నాయకుడు కేసిఆర్ అని ఆన్నారు. కేసిఆర్ వల్లే మనకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి, అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని కొర్రీలు పెడుతున్న ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతన్న ఇబ్బంది పడకుండా కాపాడుకోవడమే కేసిఆర్ లక్ష్యమన్నారు. కొత్తపేట గ్రామంపై మొదటి నుంచి ప్రత్యేక అభిమానం ఉన్నది. సిఎం కేసిఆర్ ఆశీర్వాదంతో గ్రామానికి అధిక నిధులు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటి చైర్మన్ కె. ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు వద్ద కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కేతేపల్లి, మే23, ప్రభాతవార్త:



ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ఆధ్వర్యంలో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు దగ్గర పుట్టిన రోజు వేడుకలకు భారీగా కేతేపల్లి నుండి నాయకులు భారీగా తరలి వెళ్ళారు. నాయకులు టిపిసిసి మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యూసుఫ్‌జానీ, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు భయముత్తయ వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## యుపిఎస్‌సిలో ఎంపికైన ఖానాపురం వాసి

### దేశవ్యాప్తంగా 293వ ర్యాంకు

కోదాడ రూరల్, మే 23 ప్రభాతవార్త



అనంతగిరి యమండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన గ్రంధె సాయికృష్ణ మంగళవారం ప్రకటించిన విడుదల చేసిన యుపిఎస్‌సి పరీక్ష ఫలితాల్లో 293వ ర్యాంకును సాధించాడు. గ్రామానికి చెందిన గ్రంధి శ్రీనివాసరావు లక్ష్మి దంపతుల ద్వితీయ పుత్రుడు సాయికృష్ణ తండ్రి కొత్తగూడెంలోని ఒక రెస్టారెంట్‌లో మేనేజర్‌గా తల్లి లక్ష్మి ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు. సాయికృష్ణ ఎంపిక పట్ల పలువురు మండల నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, మే23, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో రూ. 15లక్షలతో నిర్మించనున్న పలు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళవారం రోజున నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి పెద్దలా ప్రతీ ఇంటికి, ప్రతీ గ్రామానికి సంక్షేమ పథకాలను అందిస్తున్న నాయకుడు కేసిఆర్ అని ఆన్నారు. కేసిఆర్ వల్లే మనకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి, అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని కొర్రీలు పెడుతున్న ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతన్న ఇబ్బంది పడకుండా కాపాడుకోవడమే కేసిఆర్ లక్ష్యమన్నారు. కొత్తపేట గ్రామంపై మొదటి నుంచి ప్రత్యేక అభిమానం ఉన్నది. సిఎం కేసిఆర్ ఆశీర్వాదంతో గ్రామానికి అధిక నిధులు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటి చైర్మన్ కె. ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో మార్పు కోసమే యువత బిఆర్ఎస్ వైపు అడుగులు వేస్తోంది: నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, మే23, ప్రభాతవార్త:



దేశంలో గుణాత్మకమైన మార్పు కోసమే యువత బిఆర్ఎస్ వైపు అడుగులు వేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం నాడు నకిరేకల్ మండలంలోని చందంపల్లి, కేతేపల్లి యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా స్నేహభావంతో కుటుంబ సభ్యుల్లా కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేసిఆర్ మీద ప్రేమతోనే యావత్ ప్రజానీకం ఆయన వెంట నడుస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో గోలి ప్రవీణ్, గోలి సురేష్, కామన్న అంజి, పట్టేటి సుమన్, బొప్పని మోజెష్, గోలి సతీష్, వంగూరి హేమంత్, పాలడుగు నవీన్, పాడిదల సందీప్, పాలడుగు వంశీ, హరిబాబు, భరత్ మనోహర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్లూమ్ టెక్నాలజీ డిప్లొమా కోర్స్‌కు ధరఖాస్తుల స్వీకరణ

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా వెంకటగిరిలో శ్రీప్రగడ కోటయ్య స్మారక ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ వారు హ్యాండ్లూమ్ టెక్నాలజీలో మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సు 2023 24 విద్యా సంవత్సరం ప్రవేశం కొరకు ఈనెల 17 నుండి జూన్ 26 వరకు దరఖాస్తు చేసుకోవాలని చేనేత,జౌళిశాఖ సహాయ సంచాలకులు ఎస్.ద్వారక్ ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని ఆయన తెలిపారు. అభ్యర్థులు పదవ తరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలని 1.7.2023 నాటికి బి.సి. జనరల్ అభ్యర్థులు 15 నుండి 23 సంవత్సరాల వయస్సు, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు 25 సంవత్సరాల వరకు వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ 9399936872 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన తెలిపారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే సహాయ సంచాలకులు చేనేత,జౌళిశాఖ నల్లగొండ కార్యాలయంలో సంప్రదించవచ్చని చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు ఎస్.ద్వారక్ (నల్లగొండ మరియు సూర్యాపేట ఫోన్ నెం. 9912183164)ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన వైస్ ఎంపిపి వజ్జ రామేశ్వరి ధనుంజయ

గుర్రంపోడ్, మే23, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలం జిన్నాయిచింత గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిబిరాన్ని వైస్ ఎంపిపి వజ్జ రామేశ్వరి ధనుంజయ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రభుత్వమే ఉచితంగా కంటి అద్దాలు, కంటి ఆపరేషన్ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి అనిత, సైదులు, డాక్టర్లు ఏఎన్ఎంలు,వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త పరీక్షల నిర్వహణ

గుర్రంపోడ్, మే23, ప్రభాతవార్త:



మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో మంగళవారం రోజున గ్రీన్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఎన్ఏసిఓ గైడెన్స్ ప్రకారం రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్, ప్రాజెక్టు డైరక్టర్ సంజీవ కుమార్, జిఎన్ఎం సిరిచందన, ఓఆర్‌డబ్ల్యూ బలరాం, పిఈ అలివేలు, ముంతాజ్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

చింతపల్లి,23మే,ప్రభాతవార్త :



మండలంలోని మాల్ పట్టణ కేంద్రంలో ధనుంజయ హాస్పిటల్ ఆధ్వర్యంలో హస్తినాపురం నవీన మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ వైద్యబృందంచే మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు .గైనకాలజిస్ట్ , ఆర్థోపెడిక్, దయాబెటిక్ డాక్టర్లచే సుమారు 600మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో మాల్ పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సుభాన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పరమేష్, మార్కెటింగ్ మేనేజర్ నవీన్‌కుమార్, డాక్టర్ రవి, డాక్టర్ మధు, పిఆర్ఓ ఎన్.రాజేందర్, నవీన్ హాస్పిటల్ సిబ్బంది , డాక్టర్ ధనుంజయ హాస్పిటల్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## న్యాక్ రెండవ విడత మూల్యాంకనానికి సిద్ధమవుతున్న ఎంజియు

*నల్లగొండ టౌన్, మే 23 (ప్రభాతవార్త)*

ఉమ్మడి జిల్లాకు తలమానికమైన మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయం ప్రతిష్ఠాత్మకమైన న్యాక్ రెండవ విడత మూల్యాంకనానికి సిద్ధమవుతుంది. మెరుగైన ర్యాంక్‌తో విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ, గుర్తింపునకు ఇది దోహదపడుతుందని ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి తెలియజేశారు. మే నెల 24, 25, 26 తేదీల్లో మూడు రోజుల పాటు న్యాక్ బృందం గత ఐదు విద్యా సంవత్సరాల విశ్వవిద్యాలయ కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రక్రియ అనంతరం పనితీరును బట్టి గ్రేడింగ్ ఇవ్వనున్నారు. గత ఐదు విద్యా సంవత్సరాల్లో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టినందున ఉత్తమ గ్రేడ్ ఆశిస్తున్నట్లు ఆయన తెలిపి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి, రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మా కృష్ణారావులు అన్ని శాఖల యొక్క సన్నద్ధత కార్యక్రమాలను పర్యవేక్షించి అధ్యాపకులకు, అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

*మర్రిగూడ, మే 23 (ప్రభాతవార్త)*

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ఉద్యోగాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ సోమవారం పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును, ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించడం పట్ల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు షాకీర్, లక్ష్మి, వెంకన్న, లింగస్వామి, మౌనిక, బాబు, ఉమాదేవి, పద్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు ధరఖాస్తులు చేసుకోవాలి

*మర్రిగూడ, మే 23 (ప్రభాతవార్త)*

2023-24 విద్యా సంవత్సరానికి గాను కార్పోరేట్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు గాను ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్, సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, కెజిబివి, జవహర్ నవోదయ తదితర పాఠశాలల్లో చదివి 7 జిపిఎ అంత కంటే ఎక్కువ మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈడబ్ల్యుఎస్, వికలాంగ విద్యార్థులు జూన్ 3వ తేదీలోగా ఈ పాస్ వెబ్‌సైట్‌లో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 9వ తేదీన అలాట్‌మెంట్ ఆర్డర్ పొందుతారన్నారు. ఆసక్తి గల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## భాదిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే వేముల పరామర్శ

*చిట్యాల రూరల్, మే 23 (ప్రభాతవార్త)*



చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన మేడి నర్సింహా, శివకృష్ణ సతీమణి కవిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం గ్రామంలోని మృతుల నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మేడి ఉపేందర్, అక్కెనపల్లి అనిల్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఆయన భాదితుల నివాసాలకు వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, సింగిల్‌విండో డైరెక్టర్ కొమురయ్య, మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, సీనియర్ నాయకులు బట్టు అయిలేష్ యాదవ్, ఏర్పుల పరమేష్, మహిపాల్‌రెడ్డి, మేడి కృష్ణయ్య, గోవర్ధన్, మీనయ్య, చెన్నయ్య, శ్రీను, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

### నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*నాగార్జునసాగర్, మే 23, (ప్రభాతవార్త):*





నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో 6వ వార్డు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యం.సి.కె.ఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నందికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యంసి కోటిరెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి క్రికెట్ పోటీలలో గెలుపొందిన జట్లుకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే క్రీడా మైదానం నుంచే ప్రారంభం అవుతుందని క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతుందని అన్నారు. క్రీడల ద్వారా స్నేహ సంబంధాలు ఏర్పడుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంపిపి చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండల ఎంపిపి భగవాన్‌నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బుసిరెడ్డిపాండురంగారెడ్డి, మన్నెం రంజిత్ యాదవ్, పెనిగండ్ల పిఎసిఎస్ చైర్మన్ కెవిరామారావు, తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపిపి దిలీప్‌రెడ్డి, నందికొండ మున్సిపాలిటీవార్డు కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, రమావత్‌మంగ్త నాయక్, నాగ శిరీష మోహన్ నాయక్, ఆదాసు నాగరాణి విక్రమ్, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, తిరుమలగిరి సాగర్ మండల ఎంపిపి అల్లి పెద్దిరాజు యాదవ్, పంచకట్ల కృష్ణారెడ్డి, బుర్రి రాంరెడ్డి, యువనాయకుడు వినయ్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయక్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదని తెలిసి... అండగా నిలిచిన స్నేహితులు

*చిట్యాల రూరల్, మే 23 (ప్రభాతవార్త)*



ఊర్లు వేరయినా వారంతా ఒకే బడిలో కలిసి పదేళ్ళ చదువుకున్నారు. అనారోగ్యంతో భాదపడుతూ ఇటీవల ఓ స్నేహితుడు అకాల మరణం పొందిన విషయాన్ని తెలుసుకున్నారు. ఆప్తమిత్రున్ని కోల్పోవడంతో ఆ కుటుంబానికి చేతనైన విధంగా సాయం అందించేందుకు తోటి స్నేహితులు ముందుకు వచ్చారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మునుగోడు మండలంలోని కిష్టాపురంకు చెందిన శ్రీనివాస్‌కు భార్య, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతో అతనితో కలిసి చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి రూ. 80 వేలు నగదును జమ చేశారు. ఈ నగదును శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాజ నర్సింహ, చిలివేరు పరమేష్, భాగం శేఖర్, సప్పిడి వెంకటరెడ్డి, రొండి నర్సింహ, కందుకూరి భిక్షం, అలివేలు, సుజాత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తిని కలిసిన పిట్టంపల్లి నాయకులు

*చిట్యాల రూరల్, మే 23 (ప్రభాతవార్త)*



బ్రాహ్మణ వెల్లంల, ఉదయ సముద్రం ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయించి ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతం చేసి లక్ష ఎకరాలకు సాగు నీరందించడానికి కృషి చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు నార్కెట్‌పల్లిలోని తన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీసం బాబు, ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బండారు ప్రభాకర్‌రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజురెడ్డి, కార్మిక విభాగం మండల ప్రధాన కార్యదర్శి కొమురెల్లి మోహన్‌రెడ్డి, గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు సామ మహేందర్‌రెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, సింగిరెడ్డి జంగారెడ్డి, కడారి వెంకటయ్య, సిద్దగోని ఉపేందర్, బొల్లమల్ల విజయ్‌కుమార్, కొమురెల్లి సంతోష్‌రెడ్డి, సింగిరెడ్డి అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శుల హర్షం

*చిట్యాల రూరల్, మే 23 (ప్రభాతవార్త)*

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ఉద్యోగాల క్రమబద్దీకరణకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ సోమవారం పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును, ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించడం పట్ల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు చిట్యాల మండలంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు గోలి మల్లేష్, ఉప్పునూతల నర్సింహ, తాటికొండ లింగస్వామి, హరికృష్ణ, మాధవరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గౌతమ్, సుధాకర్, శారద, వైష్ణవి, మౌనిక, వెంకన్నలు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మంగళవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్సవాల నిర్వహణకు దాతల విరాళం

*చిట్యాల రూరల్, మే 23 (ప్రభాతవార్త)*





చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో జూన్ 1 నుండి నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ, మారమ్మ కళ్యాణ మహోత్సవం, బొడ్రాయి సప్తమ వార్షికోత్సవాలకు విచ్చేయాలని కోరుతూ ఎంపీపీ కొలను సునీత వెంకటేశంగౌడ్‌ను గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు తన వంతుగా రూ. 10,116లు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన శ్రీరామలింగేశ్వరస్వామి ఉత్సవ కమిటీ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్ ఉత్సవాల నిర్వహణకు తన వంతుగా రూ. 6666 విరాళంగా కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మారగోని శివశంకర్‌గౌడ్, రత్నం నర్సింహ, కొయగూర నర్సింహ, భీమిడి చిన్న వెంకట్‌రెడ్డి, బుస్సు వర్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌లక్ష్మణ్ రైస్‌మిల్లును సందర్శించిన ఎమ్మెల్యే

*నల్లగొండ టౌన్, మే 23 (ప్రభాతవార్త)*

పట్టణంలోని రామ్ లక్ష్మణ్ రైస్‌మిల్లును మంగళవారం స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి సుమారు 100కు లారీల ధాన్యం అన్‌లోడ్ కాకపోవడంతో విషయం తెలుసుకుని జిల్లా సివిల్ సప్లయ్ అధికారులతో కలిసి స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. రామ్‌లక్ష్మణ్ మిల్లుకు కేటాయించిన ధాన్యానికి మించి అదనంగా ధాన్యపు లారీలు రావడంతో రైతుల ఆందోళనను అర్థం చేసుకుని మిల్లుకు అదనంగా మరికొంత ధాన్యాన్ని కేటాయించి వచ్చిన ధాన్యాన్ని మొత్తం దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట జిల్లా సివిల్ సప్లయ్ అధికారితో పాటు డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, పజ్జూరు సర్పంచ్ ఎస్‌కె మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్, మే 23 (ప్రభాతవార్త)

పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచా మృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జుకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి



హనుమంతరావు, దాతలు నాళం నరేందర్, సరస్వతి, కాటేపల్లి సూర్య నారాయణ, పద్మావతి, భాస్కర్, దుర్గా మహేశ్వరి, గౌతమ్ రాజు, అరుణ్ రాజు, రంజిత్, రామారావు, రజని, లక్ష్మి, నరసింహ, దుర్గాభవాని, కిరణ్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీవారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ఎంపి కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు

చిట్యాల రూరల్, మే 23 (ప్రభాతవార్త)


టిపిసిసి స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నుండి నార్కెట్‌పల్లి వెళ్తుండగా ఆపార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, వేదాసు వెంకయ్యల ఆధ్వర్యంలో చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద మంగళవారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు తలపాగా పెట్టి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో ఎంపి కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయ అర్చకులు వల్లూరి లక్ష్మీనర్సింహమూర్తి శర్మ



ఆయనకు స్వామి వారి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, రెము దాల లింగస్వామి, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, జమాండ్ల శ్రీనివాస్, సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి, కందిమళ్ల జైపాల్‌రెడ్డి, ఆవుల యాదయ్య, దుబ్బ కుమారస్వామి, దోర్నాల రామచంద్రం, బోయపల్లి వెంకన్నగౌడ్, నీలకంఠం లింగస్వామి, నాగంపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు ఎగ్జామ్ వెంటనే రద్దు చేయాలి

బీబీనగర్, మే 23 (ప్రభాతవార్త)



ఆశా వర్కర్లకు ఎగ్జామ్‌ని వెంటనే రద్దు చేయాలని, పారితోషికాలను రూ.18 వేలకు పెంచి కనీస వేతనంను అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీబీనగర్ మండల కేంద్రంలో పిహెచ్‌సిలో వైద్యాధికారి యాదగిరికి వినతిపత్రం అందజేశారు. గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలు, ఇతర ప్రజలకు ఆశా వర్కర్లు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. కరోనా సమయంలో వారు అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా నాయకులు మండల అధ్యక్షురాలు ఉడుత భవానీ, మండల ప్రధాన కార్యదర్శి బెజవాడ ఉప్పలమ్మ, ప్రజా సంఘాల నాయకులు ఎల్లంల సత్యనారాయణ, నాయకులు మేకల గంగలక్ష్మీ, గ్యార సురేష్, నాయకులురాలు సుజాత, అనురాధ, అనిత, లావణ్య తదితరులున్నారు.

## శ్రీనివాస్‌గౌడ్‌కు జాతీయ అవార్డు

దేవరకొండ,23మే,(ప్రభాతవార్త :



మండలంలోని కొమ్మేపల్లి గ్రామానికి చెందిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్రీయ ప్రతిష్ఠ పురస్కార్ జాతీయ అవార్డు అందుకున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోకు చెందిన వార్తి వెల్నెస్ ఫౌండేషన్ ఫౌండర్ అధ్యక్షులు మన్ని బాజ్‌పాల్,కోఫౌండర్ సౌమ్య బాజ్‌పాల్ ఈ అవార్డును అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత 20సంవత్సరాలుగా సమాజానికి చేసిన తన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. తనపై బాధ్యతను ఉంచి వివిధ సంస్థలు జాతీయ స్థాయిలో అవార్డులు అందిస్తున్నందుకు ప్రజా సేవలో అన్ని వర్గాలకు నిస్వార్థంతో సేవలు అందించడంలో ముందుంటానని ఆయన తెలిపారు.అవార్డు అందించిన సంస్థకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## మహిళా ఆరోగ్య కేంద్రం రిఫరల్ యూనిట్‌ను పరిశీలించిన కలెక్టర్

నల్లగొండ టౌన్, మే 23 (ప్రభాతవార్త)

జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రిలో మహిళా ఆరోగ్య కేంద్రం రిఫరల్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తాలు మంగళవారం పరిశీలించి తనిఖీ చేశారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గ కేంద్రాల్లో మహిళా దినోత్సవం రోజున ఆరోగ్య మహిళా కేంద్రలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రాల నుండి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి ఎంత మందిని రిఫరల్ చేశారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నందున జిల్లాలో కూడా న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రి స్టోర్ రూమ్ లో న్యూట్రిషన్ కిట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించి వైద్యశాఖ అధికారికి సూచనలు చేశారు. గర్భిణీల్లో రక్తహీనతకు నివారిస్తూ పుట్టబోయే శిశువులు ఆరోగ్యవంతంగా ఉండేలా ప్రభుత్వం ప్రస్తుతం తొమ్మిది జిల్లాల్లో న్యూట్రిషన్ కిట్లను కూడా పంపిణీ చేయగా మిగిలిన 24 జిల్లాల్లో కూడా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హెల్త్‌డే నిర్వహించి న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయాలని నిర్ధారించిందన్నారు. జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.

## ఘనంగా కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

చౌటుప్పల్, మే 23 (ప్రభాతవార్త)



భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముందు టి.పిసిసి ప్రధాన కార్యదర్శి పల్లమల్ల కృష్ణారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ వెంకటరెడ్డికి గజమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, కేతరాజు అచ్చయ్య, బత్తుల శ్రీహరి, పన్నాల రాజిరెడ్డి, విజయ్, విక్రం, రాజేష్, శ్రీను, శ్యామ్, మల్కాపురం నర్సింహ, శామకూర రాజయ్య, పల్సం సత్యం, రాచకొండ భార్గవ్, రాంబాబు, నాగరాజు, బాలరాజు, వెంకటేశం, నర్సింహారెడ్డి, నవీన్, వెంకటేశం, చరణ్, సంపత్, అరవింద్, పాలకుర్ల జాని తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నాంపల్లి, మే 23 (ప్రభాతవార్త)

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన నాంపల్లి సత్తయ్య కుటుంబ సభ్యులను ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేసి మాట్లాడుతూ కుటుంబానికి భవిష్యత్‌లో అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషుకుమార్, గౌరికిరణ్, గంజి సంజీవ, భూతం ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలకు విశేష స్పందన

నల్లగొండ టౌన్, మే 23 (ప్రభాతవార్త)

రాష్ట్రంలో సీఎం కప్ - 2023కు విశేష స్పందన లభిస్తుందని శాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో జరుగుతున్న జిల్లా స్థాయి సీఎం కప్ 2023 పోటీల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి క్రీడా పోటీలు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మైదానంలో వివిధ క్రీడా పోటీలలో తలపడుతున్న క్రీడా జట్లను పరిచయం చేసు కున్నారు. అనంతరం వాలీబాల్‌తో పాటు వివిధ క్రీడలు ఆడుతున్న క్రీడా కారులతో కలిసి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో పాటు ఆడి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాట్స్ ఆధ్వర్యంలో 617 మండల కేంద్రాల్లో నాలుగు న్నర లక్షల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో గడిచిన 30 ఏళ్లలో అతి పెద్ద క్రీడా సంబరం ఇదేనన్నారు. జిల్లా స్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడల్లో లక్షన్నర మంది యువ క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న క్రీడా ప్రాంగణాలన్ని నవతరంతో కళకళ లాడుతున్నా యన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దూరదృష్టితో గ్రామీణ స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా క్రీడలను ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, డివైఎస్ మహ్మద్ మగ్బుల్, స్థానిక ప్రజాప్రతినిధులు, వేలాది మంది క్రీడాకారులు, పీఈటీలు, కోచ్‌లు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

డిండి,మే 23 (ప్రభాతవార్త)



విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యుత్ ఉద్యోగుల సంఘం 1104 పనిచేస్తుందని ఆసంఘం జిల్లా అధ్యక్షులు తూమ్ జైపాల్‌రెడ్డి వెల్లడించారు. ఈమేరకు మంగళవారం డిండి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ సంఘం సమస్యల సాధనకు కృషి చేస్తుందని, యూనియన్ సభ్యులంతా సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్య రకమంలో సంఘం నాయకులు మధుసూదనాచారి, ప్రేమయ్య, మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ధన్‌సింగ్, శ్రీనివాస్, శివ, నరహరి, డిండి సెక్టార్ ముడావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల హర్షం

కట్టంగూర్, మే 23 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్య దర్శులను రెగ్యులర్ చేయాలని నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జడ్పీటిసి తరాల బలరామ్, ఎంపిడిఓ పోరెడ్ల సునీత, ఈదు లూరు ఎంపిటిసి తవిడబోయిన భవాణీ, బిఆర్ఎస్ మండల నాయ కులు బీరెల్లి ప్రసాద్ తదితరులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జడ్పీటిసి తరాల బలరామ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వమే కెసిఆర్ ప్రభుత్వ మన్నారు. ఈకార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు శిగ శ్రీను, ఉపాధ్యక్షులు వడ్లకొండ అశోక్,జి.శివ,అనిల్, వీపూరి రవీందర్, జనార్ధన్, సంతోష్, సురేష్, వెంకటేష్, ఉపేందర్, సైదులు,తన్వీ, రేణుక, కర్నాటి సుష్మ, సంధ్య, కల్పన పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ లింగమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సామ లింగమూర్తి ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పరామర్శించి వారిని ఓదార్చి వారికి మనోధైర్యం నింపారు. వారి వెంట మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ కన్నం అంజన్న, కౌశిక హరి, కేశవరావు జ్యోతిబాస్, రంజీత్ రెడ్డి, తాజుపుల్ల సదయ్య, పుల్లూరి పృథ్వీ రాజ్, రాజు, అనిల్ రావు, కుక్కల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు స్పాన్సర్ చేసిన జబర్దస్త్ ముక్కు అవినాష్

### ప్రారంభించిన గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి



గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామ పంచాయతీ ఆవరణలో సిసి కెమెరాలను గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి మంగళవారం ప్రారంభించారు.కాగా సిసి కెమెరాలను జబర్దస్త్ ముక్కు అవినాష్ స్పాన్సర్ చేసిన విషయం తెలిసిందే.ఇంతకుముందు కూడా సరస్వతి దేవి ఆలయ నిర్మాణానికి అవినాష్ తనవంతుగా రూ.13,116/- విరాళంగా అందించారు.ఈ సందర్బంగా ఎస్సై దత్తాద్రి మాట్లాడుతూ గ్రామ పరిరక్షణ కోసం అవినాష్ తనవంతుగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారన్నారు.అవినాష్ లాగే యువత ముందుకు వచ్చి గ్రామాభివృద్ధికై తమవంత సహకారం అందించాలని ఈ సందర్భంగా ఎస్సై దత్తాద్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాగం శంకరయ్య,ఎంపిటిసి సింగిరెడ్డి మధూకర్ రెడ్డి,ఉపసర్పంచ్ వొడ్నాల అంజయ్య,రైతు సమన్వయ సమితి సభ్యుడు ఒరుగంటి అశోక్‌రావు,కాళ్ల లక్ష్మిరాజం-మల్లవ్వ,కాళ్ల రాజయ్య,జబర్దస ముక్కు అవినాష్,చంద్రశేఖర్,అజయ్,పాల్గొన్నారు.

## ధర్మారంలో వైభవోపేతంగా జోగు కార్యక్రమం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జోగు కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోగు కార్యక్రమం ఉపాధ్యక్షులు పైడిపల్లి అయోధ్య సునీత దంపతుల ఇంటి వద్ద నుండి అధ్యక్షులు పైడిపల్లి ఆనందం డైరెక్టర్ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ మేరకు లంద వారి ఇంటికి వెళ్ళి జోగు ప్రారంభించి, గౌడ కులస్థుల గడప గడపకు వెళ్ళి జోగు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ..... మా గౌడ కులస్థుల ఇలవేల్పు మాతకు ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వీరన్న, డైరెక్టర్లు బుర్ర సంపత్ గౌడ్, పైడిపల్లి మల్లిఖార్జున్, పొన్నం వెంకట్ రమణ, బొంగోని శ్రీనివాస్, మండ ఎల్లయ్య, గుర్రపు తిరుపతి, పైడిపల్లి పెద్ద భీమన్న, కులస్థులు పైడిపల్లి అంజన్న, పైడిపతి తిరుపతి గౌడ్, గట్టు సదయ్య, బొంగోని సదానందం పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలో ఓ వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాళ్లోకి వెళితే..పట్టణంలోని వెంపేట్‌రోడ్‌లోని ఓ ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న మెట్‌పల్లి ఎస్సై శ్యామ్‌రాజ్ పోలీస్ సిబ్బందితో ఇంటి తలుపులు తెరిచి చూడగా...ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. కాగా మృతుడు జిన్నా శంకర్(55) గా గుర్తించారు. మృతి చెందిన శంకర్ అనుమాన స్పద మృతిపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# స్వఛ్ఛ్ ఈ సేవా కేంద్రాలకై దరఖాస్తు చేసుకోండి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆన్లైన్ సర్వీసులను అందించడానికి స్వఛ్ ఈ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ సేవ సీఈవో శ్రీధర్ తెలిపారు.మంగళవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ప్రకటన విడుదల చేశారు.స్వఛ్ ఈ సేవా కేంద్రాల నుండి ఆన్‌లైన్ ద్వారా వివిధ రకాల బిల్లుల చెల్లింపులతో పాటు బస్సు,విమానాల టిక్కెట్లు బుకింగ్స్,కొత్తపాన్ కార్డులు సవరణలు,అదే విధంగా వివిధ రకాల టెలికాం,పోస్ట్ పేయిడ్, ప్రీపేయిడ్ రీచార్జులు అన్ని బ్యాంకులు డబ్బు



విత్‌డ్రాలు,ఆధార్ ఆధారిత పనులు, వినియోగ దారులకు మైక్రో ఏటిఎమ్ సేవలు,డేటా కార్డులు, ల్యాండ్ లైన్ బిల్లులు, డిటిహెచ్, భీమా, డిజిటల్ సిగ్నేచర్,జిఎస్టీ రిజిస్ట్రేషన్,ఫాస్ట్ ట్యాగ్ తదితర ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. నిరుద్యోగ యువతి యువకులు ఆన్‌లైన్ సేవలు అందిస్తూ స్వయం ఉపాధి పొందవచ్చునన్నారు. ఎస్సీ,ఎస్టీ ,ఓబిసి మైనారీ లతో పాటు ఆర్థికంగా వెనుకబడ్డ అభ్యర్థులు, వికలాంగులు,పదవి విరమణ చేసిన ఉద్యోగులు, మహిళలు ఆన్లైన్‌లో ధరఖాస్తు చేసుకో వచ్చన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజుతో 33 శాతం ప్రత్యేక రాయితీ వుంటుందన్నారు. ఆసక్తి కలిగిన నిరు ద్యోగులు స్వఛ్ ఈ సేవా కేంద్రాలకై ధరఖాస్తు చేయాలనుకునేవారు ఆన్‌లైన్‌లో సంబంధిత వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసు కోవాలని సీఈవో శ్రీధర్ కోరారు.

## ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులే మిన్నా

జగిత్యాల,ప్రభాతవార్త :



శ్రీ భక్త మార్కండేయ యువజన స్వఛ్ఛంద సేవా సమితి వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కీ.శే.ముదిగొండ శ్రీనివాస్-ముదిగొండ లావణ్య దంపతుల ప్రథమ పుత్రిక రోషిని(శ్రావణి) వివాహం సందర్బంగా సేవా సమితి వారు రూ.10 వేలు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్,కస్తూరి శశిధర్,గీతా స్కిల్ హౌజ్ వారి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు.పెండ్లి కూతురుకు పట్టు చీరను గీతా సిల్క్ హౌజ్ అధినేత కీ.శే కస్తూరి జగదీశ్వర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు కస్తూరి శశిధర్ పెండ్లి చీరను అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కాండేయ యువజన స్వఛ్ఛంద సేవా సమితి అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు కొక్కుల సుదర్శన్, సంగీత శ్రీనివాస్, కొమాకుల సుదర్శనం,వేముల శంకర్,జోగ మల్లేషం పాల్గొన్నారు.

## సైకిల్ ప్రయాణంతో ఆరోగ్య వంతమైన జీవితం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు, రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వాల్గొట్ కిషన్ మంగళవారం ఖానాపూర్ నుండి మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామం వరకు సైకిల్‌పై ప్రయాణించి(తొక్కుకుంటూ) వచ్చి సైకిల్ ప్రయాణం వలన కలిగే ప్రయోజనాలను గ్రామస్థులకు వివరించారు. ఈమేరకు వాల్గొట్ కిషన్ మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వలన మనిషికి షుగర్, రక్త పోటు, ఉభకాయం రాదని, రోజురోజుకు తరిగిపోతున్న పెట్రోల్ నిల్వలను కాపాడుకోవచ్చని, సైక్లిష్టులకు ఎలాంటి ఫైన్‌లు ఉండవని తెలిపారు. అలాగే వాతవారణ కాలుష్యం ఉండదని సైకిల్ ప్రయాణంతో ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్గొండ మాజీ ఎంపిటిసి బలరాంనాయక్, వాల్గొండ విడిసి సభ్యులు సబ్బని గంగారాం, బొర్ర రవి, గ్రామస్థులు క్యాతం వెంకట్‌రెడ్డి, సోమ రాజరెడ్డి, కుమ్మరి మల్లేస్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సెస్టోబాల్ పోటీలకు మన జగిత్యాల పిటీలు ఎంపిక

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :




అంతర్జాతీయ సెస్టోబాల్ టోర్న మెంట్‌కు తెలంగాణకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికై పాల్గొంటున్నారు. బెంగుళూ రులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నార్త్ ఇట్టి పోటీలు 21 నుంచి నాలుగు రోజులు పాటు జరుగుతున్నాయి.పాశం ఓదేలు యాదవ్, కటకం సత్య నారాయణలు రెఫరీలు నిర్వహి స్తున్నారు. తెలంగాణ నుండి మన జగిత్యాల విద్యానగర్‌కు చెందిన రక్షిత, అంతర్గాం గ్రామానికి చెందిన భీమేష్,దేశ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు రాష్ట్ర సెస్టోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల దామోదర్‌రావు తెలిపారు.వీరి ఎంపిక పట్ల టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి,ఏరియా ఉపాధ్యాక్షులు ఐలి శ్రీనివాస్,ట్రస్మా జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్బు కేశవరెడ్డి,టంగుటూరి రాజయ్య,రవికాంత్,స్రవంతి హర్షం వ్యక్తం చేశారు.

## చదువుతో భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవచ్చు

### - మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



చదువుతో విద్యార్థులు తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవచ్చని మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని మనోహర్ గార్డెన్స్‌లో జ్ఞానోదయ డిగ్రీ, పిజి కళాశాల ఆధ్వర్యంలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ విద్యార్థులు తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమంను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ, ఎస్సై శ్యామరాజ్‌లు హాజరయ్యారు. ఈమేరకు మెట్‌పల్లి సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులతో ముందుకు సాగాలని చదువుతో ఏదైనా సాధించవచ్చని ఉన్నతమైన జీవితం పొందాలంటే విద్యార్థులు యుక్త వయసులో ఆడుతూ పాడుతూ ప్రణాలికబద్దంగా చదువుకోవాలని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. వివేకవంతమైన మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని మంచి చదువులు చదివి ఉద్యోగాల మీద పట్టు సాదించి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. మీ భవిష్యత్ మీ చేతుల్లో ఉందని చెడుమార్గాల వైపు మనసును మళ్లించకుండా మంచి మార్గంను ఎంచుకోవాలని తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసి రాబోయే తరానికి ఆదర్శప్రాయంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, కళాశాల చైర్మెన్ మహాజన్ నర్సింలు, డైరెక్టర్స్ వేణు, కమలాకర్, మహేంధర్, శివకుమార్, ప్రిన్సిపాల్ కెవి.సంతోష్, ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

# పదవులు కాదు ప్రజాసేవే ముఖ్యం





మొదటి పేజీ తరువాయి

నిర్వహించిన కార్యకర్తలు నార్కట్‌పల్లి నుండి బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో ఏర్పాటు చేసిన సభావేదిక వరకు ఆయనతో పయనమయ్యారు. కాబోయే ముఖ్యమంత్రిగా కార్యకర్తలు జనహృదయనేతను అభివర్ణించి పిలుచుకున్నారు. వేలాదిగా తరలివచ్చి తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు కార్యకర్తల అభిమానాన్ని చూసి కొద్ది సేపు భావోద్వేగాలకు గురైన కోమటిరెడ్డి ఆనందభాష్పాలతో అందరికీ అభివాదం చేశారు. భారీ క్రేన్‌ల సహాయంతో గజమాలతో తమ అభిమాన నాయకుడిని సన్మానించారు. అంతకుముందు తన చిరకాల వాంఛగా వైఎస్ఆర్ హయాంలో శంకుస్థాపన చేసిన ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆవరణలో మోటర్ల ట్రయల్ రన్ విజయవంతం అయిన సందర్భంగా కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేసి సభాప్రాంగణానికి చేరుకున్నారు. పార్టీ కీలక నేతలు మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి అందరితో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది రైతు ప్రభుత్వమని, రానున్న మూడు నెలల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడాలని అందరి సహకారంతో రాష్ట్రంలో 75 నుండి 80 సీట్లు గెలవడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



కంటికి రెప్పలా కాపాడి ఐదు సార్లు తన విజయానికి పాటుపడిన కారకర్తలకోసం చావడానికైనా, చంపడానికైనా సిద్ధమని, ప్రాణం కంటే కార్యకర్తలే ముఖ్యమని అన్నారు. జల యజ్ఞంలో భాగంగా అప్పటి ప్రభుత వ్ంతో పోరాడి మరీ తన పదవిని కూడా లెక్కచేయక చేసిన ఉద్యమం కారణంగా ఉదయసముద్రం ప్రాజెక్టు ద్వారా బ్రాహ్మణ వెల్లెంలకు కృష్ణమ్మ పరవళ్ళు చేరుకోవడం తన రాజకీయ కల నెరవేరిందని ఆయన అన్నారు. అప్పట్లోనే 90 శాతం పనులు పూర్తిచేసినప్పటికీ నేతలు తమ స్వలాభం కోసం పనులు పూర్తి కాకుండా ఆపారని, వైకుంఠధామాలు, ఫామ్ హౌస్‌లు కట్టుకుంటే నాయకులు కాలేరని, ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న వారే నిజమైన నాయకులని, తాను ఉన్నంతవరకు ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రాణాలు తీసుకుంటున్న ప్రజలకోసమే తాను తన పదవిని కూడా త్యాగం చేశానని అన్ని త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు కూడా భుక్తి కోసం ప్రాణాలు తీసుకోవడం శోచనీయమని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ రైతులకు, 4 వేల నిరుద్యోగ భృతి నిరుద్యోగులకు అందించి వారిని కాపాడుకుంటామని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలను నెవేర్చలేకపోతే తాను రాజీనామా చేస్తానని బహిరంగంగా ప్రకటించారు. ప్రజలు ఆయనను సీఎం, సీఎం అని వర్ణించగా పదవులు కాదు ప్రజలే ముఖ్యమని అన్నారు. ప్రజలు కోరుకుంటే కర్ణాటక తరహాలో ఎక్కువ మద్దతు ఉన్నవారికే పదవులు దక్కుతాయని ఆయన ఉదహరించారు. రానున్న ఎన్నికల్లో నల్లగొండ నుండి మళ్ళీ పోటీ చేస్తానని ప్రజలకు తనకు అండగా ఉండాలని, నకిరేకల్ నల్లగొండ నియోజకవర్గాల్లో ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా గల్లంతవుతాయని ఆయన జోష్యం చెప్పారు. సభాప్రాంగణంలో ఉన్న వారందరికీ నల్లగొండ గద్దర్ తన పాటలతో ఉర్రూతలూగించారు, అందరినీ ఉత్సాహపరుస్తూ కోమటిరెడ్డిపై పాటలు పాడుతూ అలరించారు. పదవ తరగతి, ఇంటర్ పరీక్ష పత్రాలను దిద్దలేని ప్రభుత్వం కాళేశ్వరంతో లక్షల కోట్ల అవినీతికి పాల్పడిందన్నారు. బ్రాహ్మణ వెల్లెంలలో నీటిని చూసి ఆనందించి అందరితో తన ఆనందాన్ని పంచుకున్నాను కానీ ఇదేదో బల ప్రదర్శన కాదని, అయినా ఇది ఎవరికి ఎలా అర్థమైతే అలా చూడవచ్చని ఆయన అన్నారు. ఒక వైపు రైతులు పండించిన ధాన్యం ఎండకు ఎండి వానకు తడుస్తుంటే కొనలేని ప్రభుత్వం తెలంగాణను బంగారు తెలంగాణగా మారుస్తానని అందరికీ కలలు చూపిస్తున్నారని అన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ధరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఉన్నంతకాలం ఎలా ఉన్నామో కాదు మనం పోయిన తరువాత కూడా ఎం చేశామో ప్రజలు గుర్తుంచుకోగలిగినవాడే నిజమైన నాయకుడని అది గోడలమీద చెక్కితే కాదు గుండెల్లో నిలిచిపోయేవిధంగా ఉండాలని నిజమైన నాయకుని నిర్వచనాన్ని ఆయన వర్ణించారు. భవిష్యత్తులో తాను ఏ స్థాయిలో ఉన్నా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మారడని, మరో జన్మంటూ ఉంటే ఇక్కడే పుట్టాలని కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు. ముఖ్యమంత్రి హక్షదాలో ఉన్న వైఎస్ఆర్‌నే మూడు సార్లు ప్రాజెక్టు వద్దకు తీసువచ్చినని అది తనకు ప్రజలపై ఉన్న ప్రమకు తార్కానమని ఆయన అన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కెతావత్ శంకర్ నాయక్ , యాదాద్రి అధ్యక్షుడు కుంభం అనిల్ రెడ్డి, మాజి ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, సూర్యాపేట పటేల్ రమేశ్ రెడ్డి, నల్లగొండ గుమ్మల మోహన రెడ్డి, ఒంగూరి లక్ష్మయ్య, అలేరు బీర్ల అయిలయ్య, దైద రవీందర్, జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, దార యాదయ్య, యానాల రాంరెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, కాంగ్రెస్ ఎస్పీ సెల్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు , మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ ఫలితాలలో మెరిసిన హుజూర్‌నగర్ ఆణిముత్యం ఉమాహారతి

**- ఎస్‌పి కుటుంబంలో జాతీయ స్థాయి ర్యాంకుల పంట**

**- గత సంవత్సరం తమ్ముడికి ఐఏఎస్‌లో 9వ ర్యాంక్**

**హుజూర్‌నగర్ మే 23 ప్రభాతవార్త :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ మంగళవారం విడుదల చేసిన ఫలితాలలో హుజూర్‌నగర్‌కు చెందిన ఆణిము త్యం ఉమాహారతి జాతీయస్థాయిలో 3వ ర్యాంక్ సాధించి మెరిసింది. తండ్రి నూకల వెంకటేశ్వర్లు ప్రస్తుతం నారాయణపేట ఎస్‌పిగా పని చేస్తునా న్డు. ఉమాహారతి 3వ తరగతినుండి 10వ తరగతి వరకు హై ద్రాబాద్‌లోని భా రతీయ విదా ్యభవన్‌లో విద్యనభ్యసించి బ్రిడ్జి కాలేజీలో ఇంటర్‌లో రాష్ట్ర ర్యాంక్ సాధించింది. బాంబే ఐఐటిలో సివి ల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి అనంతరం ఢిల్లీలో కోచింగ్ తీసుకొని మొదటి ప్రయత్నంలో ఐఆర్ఎస్ ర్యాంక్ సాధించి ఐఏఎస్ కోసం అది వదులుకొని మరో ఆరునెలలు పూర్తి శిక్షణ తీసుకొని నేడువిడుదల చేసిన ఫలితాలలో 3వ ర్యా ంక్ సాధించారు. కాగా తమ్ముడు సాయివికాస్ ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్‌లో ఆలిండియా 9వ ర్యాంక్ సాధిం చి బొంబాయిలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆమె త ండ్రి నూకల వెంకటేశ్వర్లు ప్రస్తుతం నారాయణపేట జిల్లా ఎస్‌పిగా విధులు నిర్వహిస్తునా న్రు. ఆయన స్వగ్రామం హుజూర్‌నగర్‌లోని సీతారాంనగర్, ఎస్‌పి నూకల వెంకటేశ్వర్లు తం డ్రి నూకల సైదులు హుజూర్‌నగర్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేశారు. ఎస్‌పి వెంకటేశ్వర్లు పోలీస్ శాఖ ఉద్యోగానికి ముందు హుజూర్‌నగర్‌లో ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు. ఉమాహారతి పెదనాన్న నూ కల సాగర్ హుజూర్‌నగర్‌లో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ పదవీ విరమణ పొందారు. చిననాన్న ప్రైవేట్ పాఠశాల లో ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్నారు. ఎస్‌పి కుటుంబానికి జాతీయస్థాయిలో ర్యాంకుల పంట పండటం ఉమా హారతి జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించడం పట్ల పరిసర ప్రాంత ప్రజలు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి మే 23 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు అండ శ్రీశ్రీనివాస శుభమస్తు కళ్యాణ కానుక



కాంగ్రెస్‌నాయకురాలు పేరపాక మౌనిక సతీష్

**వేములపల్లి, మే 23 ప్రభాతవార్త :** సామాజిక మార్పుకోసం మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి సొంత ఖర్చులతో అందిస్తున్న శ్రీశ్రీనివాస శుభమస్తు కళ్యాణ కానుక పేద, మధ్య తరగతి ఆడపడుచులకు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పేరపాక మౌనిక అన్నారు. మంగళవారం వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎరుకలగుట్ట గ్రామంలో గండమల్ల విద్యాధర రామస్వామి – వీరమ్మ కుమార్తె వినయరాణి వివాహం సందర్భంగా బిఎల్ఆర్ బ్రదర్స్ అందించిన శ్రీశ్రీనివాస శుభమస్తు కళ్యాణకానుకను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంలో మాట్లాడుతూ సామాజిక దృక్పథంతో బిఎల్ఆర్ బ్రదర్స్ అందించే పెండ్లి కానుక పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈసందర్భంగా బిఎల్ఆర్ బ్రదర్స్ అందించిన శ్రీశ్రీనివాస కళ్యాణమస్తు పెళ్లికానుకను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ వార్డు సభ్యులు ఇరుగు ఎల్లయ్య, పగడాల పద్మ, లక్ష్మీనర్సు, యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లా అశోక్, ఇమ్మానియేల్, శివ, ఆదిత్య, రవీందర్ కోనేటి అశోక్, పెదమాం కొండల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయం

తుంగతుర్తి 23 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన జిల్లా పరిషత్ చైర్మెన్ గుజ్జ దీపిక యుగందర్‌రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్యం నుండి వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో అస్పృశ్యతను నివారించడం నుండి మానవ సమాజాన్ని సమైక్యం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. నాయ్యయవాదిగా, ఆర్థి శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహా నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తిని దశదిశలా చాటిన ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచిన అంబేద్కర్ ఆశయాలు నెరవేరలేదని కానీ తెలంగాణలో మాత్రం సిఎం కెసిఆర్ ఓ అడుగు ముందడుగు వేసి దళిత బంధు లాంటి పథకాలతో సామాజిక అసమానతలు తొలగించడానికి ప్రయత్నిస్తున్నారని కొనియాడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర సచివాలయానికి ఆ మహనీయుడి పేరు పెట్టడమే కాదు రాజ్యాంగ స్ఫూర్తిని రగిలించేలా ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఉన్నత విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని చెప్పారు. ఆ మహనీయుడి ఆశయాలకు అనుగుణంగా



నడుస్తూ వినూత్న పథకాలను అమలు చేస్తూ కెసిఆర్ దేశానికి మార్గదర్శకంగా మారారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తెలుగుదేశం పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆకారపు రమేష్, వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం యాదవ్, గ్రామ సర్పంచ్ ప్రణీత జెసి రెడ్డి, ఎంపిటిసి లక్ష్మి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పులుసు యాదగిరి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఉప సర్పంచ్ పులుసు ఇందిరా ఉప్పలయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సైదులు, ఉప్పలయ్య, బండరామారం వార్డు సభ్యులతో పాటు ఎవైసి కమిటీ సభ్యులు, విగ్రహా ఏర్పాటు కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ చేసిన ట్రాఫిక్ పోలీసులు

## -43 కేసులు నమోదు

రాజాపేట ప్రభాతవార్త:



మండల కేంద్రంలో మంగళవారం ట్రాఫిక్ ఎస్ఐలు లక్ష్మీనారాయణ, రాజు, శ్రీనివాస్, రాజాపేట ఎస్సై సుధాకర్‌రెడ్డితో కలిసి సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేశారు. రాచకొండ సిపి ఆదేశాలనుసారం వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా చైన్ స్నాచింగ్, బైక్‌లో దొంగతనాలు సరైన నెంబర్ ప్లేట్లు వాహనానికి సంబంధించిన 43 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, రాజాపేట పోలీసులు పాల్గొన్నారు.

# దళిత జాతిని కించపరిచే ఉద్దేశం నాకు లేదు

తుంగతుర్తి 23 ప్రభాతవార్త

దళిత జాతిని అవమానపరిచే విధంగా మాట్లాడానని అనడం సబబు కాదని నాకా ఉద్దేశం అసలే లేదని స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ కార్యక్రమం సాక్షిగా చెబుతున్న దళిత జాతిని కించపరిచే ఉద్దేశం ఏ మాత్రం లేదని నా మాటలను వక్రీకరించి అన్యాయంగా నామీద అబాండాలు వేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ముఖ్యమంత్రితో కొట్లాడి తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేశామని అన్నారు. ఈ పథకంలో రాజకీయాలకు తావు లేకుండా దళిత జాతిలోని అన్ని ఉప కులాలకు దళిత బంధు పథకం వచ్చిందని అన్నారు. తిరుమలగిరి మండలంలో 2000 పైగా దళితులకు ఈ పథకంతో లబ్ధి చేకూరిందని అన్నారు. ఈ పథకంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన దళితులకు కూడా దళిత బంధు పథకం వచ్చిందని అన్నారు. దీనిలో అవినీతి జరిగితే ఎవరికి అన్యాయం జరిగిందో ముందుకు వచ్చి చెప్పాలని అన్నారు. దళిత బంధు పేరుతో కమిషన్లు తీసుకున్నారని లేనిపోని ఆరోపణలు చేస్తూ అమాయక యువకులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఈ రెండు మూడు నెలల్లో నియోజకవర్గంలో 1100 మందికి దళిత బంధు పథకం వస్తుందని అన్నారు. ఎవరైన నాయకులు నా మాటలను తప్పుగా భావిస్తే పక్కకు తీసేయాలని అన్నారు. కెసిఆర్ నాకు



రెండుసార్లు అవకాశం ఇస్తే ఈ నియోజకవర్గ ప్రజలు కడుపులో పెట్టుకోని గెలిపించుకున్నారని అన్నారు. అలాంటి వారిని దూషించాలన్న ఉద్దేశం నాకు ఏ మాత్రం లేదని అన్నారు. తిరుమలగిరిలో ఎక్కువ దళితులు ఉన్నారని ఉద్దేశంతోనే పైలట్ ప్రాజెక్టు కిం మండలాన్ని ఎంపిక చేశామన్నారు. తాను ఎల్లప్పుడు దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ గుజ్జ దీపిక యుగందర్‌రావు, ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, సర్పంచ్ ప్రణీత జెసి రెడ్డి, ఉప సర్పంచ్ పులుసు ఇందిరా ఉప్పలయ్య, ఆకారం సైదులు, గడ్డం ఉప్పలయ్యతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిషియన్ జలంధర్‌పై కత్తితో దాడి

## -పరిస్థితి విషమించడంతో హైద్రాబద్‌కు తరలింపు..!

మిర్యాలగూడ క్రైం ,మే 23 ప్రభాతవార్త

ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్న ఓ యువకుడిపై మరో యువకుడు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మి ర్యాలగూడ రైల్వేస్టేషన్ సమీపం లో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామానికి చెందిన వాంకుడోతు జలంధర్..స్థానిక ఎల్ఐసి కార్యాలయం సమీపంలో ఎలక్ట్రిషియన్ షాపు నడి పిస్తున్నారు. ఈ క్రమంలో త్రిపురారం మండలం సత్యంపాడ్‌తండాకు చెందిన సంతోష్ అనే యువకుడు జలంధర్‌పై కత్తితో దాడి చేయగా..స్థానికులు గాయపడితో మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించారు. కాగా ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు సంతోష్ అనే యువకుడు..జలంధర్‌కు ఏ విధంగా పరిచయం..దాడికి దారి తీసిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# పారదర్శకంగా గోవుల పంపిణీ

నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త

వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలలో కూడా విప్లవాత్మక అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రతిష్మాత్మకంగా చేపట్టిన రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం అని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.యాదవులకు గోవుల పంపిణీ కార్యక్రమాన్ని ఎంతో పారదర్శకంగా చేపడతామని, అర్హులందరూ తమ కుల ధృవకరణ పత్రాన్ని ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాల ప్రతులను దరఖాస్తుకు జత చేసి డివిఏహెచ్‌ఓ కార్యాలయంకు పంపితే అక్కడ వాటిని ఆన్‌లైన్ చేశాక లబ్దిదారులకు పథకాన్ని వర్తింపచేస్తామని ఆయన అన్నారు.మండలంలోని నార్కట్‌పల్లి, గోపలాయిపల్లి గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ఈ మేరకు అవగాహన కల్పించారు.మరణించిన లబ్దిదారులకు సంబంధించి మరణ ధృవపత్రం, కుటుంబ సభ్యుల ధృవపత్రం జతచేసి అప్‌లోడ్ చేయించుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్, ఎంపిడిఓ యాదగిరి, పశువైద్య అధికారి డా॥రవికుమార్, గ్రామ ప్రజలు నడింపల్లి మహేశ్, బక్కయ్య, నరేశ్, యాదవ సంఘాల నాయకులు, యాదవులు పాల్గొన్నారు,



# నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలను మరియు ఎరువులను అందుబాటులో ఉంచాలని, వాటి విలువలను ఎప్పటికప్పుడు అధికారులకు అందజేయాలని మండల స్థాయి సీడ్ టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు.మంగళవారం స్థానిక రైతు వేదికలో మండలంలోని విత్తన అధీకృత డీలర్లందరికీ నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు.రైతులకు నాణ్యమైన



విత్తనాలను మాత్రమే సరఫరా చేయాలని లేనిచో కఠిన చర్యలు ఉంచాయని పోలీస్ అధికారులు హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఎస్సై నర్సి రెడ్డి, అధికారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా

తిరుమలగిరి 23 ప్రభాతవార్త

నేడు తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ ఇన్‌చార్జి కందుకూరి సోమన్న తెలిపారు. ✓ విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పే వరకు ఇలాంటి ఉద్యమాలు చేస్తామన్నారు. కాంగ్రెస్, బిజెపి ఎమ్మెల్యే కొడుకులు అని సంభోందించిన ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలన్నారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. వైఎస్సార్ టిపి తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఏపూరి సోమన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వై.నరేష్, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

**మేళ్ళచెరువు మే 23 ప్రభాతవాం**

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా సింధూరంతో అలంకరణ, హనుమాచాలీసా పారాయణములు, తమలపాకులతో అర చ్చనలు, అభిషేకములు, హారతులు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సాగర్ పరిశ్రమవారి సహకారంతో ట్రైసైకిళ్ల పంపిణీ

**మఠంపల్లి మే 23 ప్రభాతవార్త**



మండలంలోని పలువురు నిరుపేద వికలాంగులకు సాగర్ సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం వారి ఆర్థిక సహాయంతో ఆరు ట్రైసైకిళ్లను మంగళవారం పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా సమాచార హకు ్క సాధనసమితి హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ మీసాల మధుబాబు మాట్లాడుతూ సాగర్ సిమెంట్ పరిశ్రమవారి ఆధ్వర్యంలో నిరుపేదలైన పలువురు వికలాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. అనంతరం పరిశ్రమ హెచ్‌ఆర్ డిజిఎం హరిదాస్ మాట్లాడుతూ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకోసం కృషి చేస్తున్నామని, పలువురు వికలాంగులకు ట్రైసైకిళ్లు లేక వారి సొంత పనులు చేసుకునేందుకు ఇబ్బంది కలుగుతుందని పలువురు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగానే 6 ట్రైసైకిళ్లను పేద వికలాంగులకు అందజేయడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో పరిశ్రమ అధికారులు తూడి వెంకటరెడ్డి, వి.సుబ్రహ్మణ ్యం, కొండల్, ఏసుమళ్ల రాములు, సతీష్‌రెడ్డి, మామిడి తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, మీసాల ఉపేందర్, ఎర్రమళ్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**మఠంపల్లి మే 23 ప్రభాతవార్త**



ఈనెల 26న మఠంపల్లి, వర్ధాపురం క్లస్టర్ల బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీమండల అధ్యక్షుడు ఇరుగు పిచ ్చయ్య, గ్రామసర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గుండాబ్రహ్మారెడ్డి కోరారు. మంగళవారం మండలకేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 26న జరగనున్న మ ంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల నుండి వేలాదిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని వారు కోరారు. ఈ కార ్యక్రమంలో జడ్‌పిటిసి బాణోతు జగన్‌నాయక్, ఎంపిపి ముడావత్ పార్వతి కొండానాయక్, ధరావత్ నవీన్‌నాయక్, వివిధ గ్రామాల బిఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, పిఏసిఎస్ డైరెక్టర్లు, పార్టీఅధ్యక్షులు పాల్గొన్నారు.

# శరవేగంగా సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణ పనులు

**అడవిదేవులపల్లి మే 23 ప్రభాతవార్త**



మండలపరిధిలోని బంగారుకుంట గ్రామపంచాయితీలో తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి సేంద్రియ ఎరువులు తయారు చేసేందుకు గ్రామ సర్పంచ్ కుర్ర సుజాత ఆధ్వర్యంలో మంగళవారం సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణ పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. కలెక్టర్ ఆదేశానుసారం యుద్ధప్రాతిపదికన షెడ్ నిర్మాణం పనులు వారంరోజుల్లో పూర్తి చేయనున్నట్లు పంచాయితీ కార్యదర్శి రవికుమార్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపిడివో షరీఫ్, ఎంపివో లలిత, మండల బిఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్‌గా శ్రీనివాసరెడ్డి

**నేరేడుచర్లటౌన్ మే 23 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్‌గా కె.శ్రీనివాసరెడ్డి మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో మున్సిపల్ కమీషనర్‌గా పనిచేసిన నీలిగొండ వెంకటేశ్వర్లు హుజూర్‌నగర్ కమీషనర్‌గా బదిలీకాగా ఆయన స్థానంలో హు జూర్‌నగర్‌లో పని చేస్తున్న శ్రీనివాసరెడ్డి నేరేడుచర్లకు బదిలీకాగా నేడు పదవీ బాధ్యతలు చేపట్టారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం



**నేరేడుచర్లటౌన్ మే 23 ప్రభాతవార్త**

నేరేడుచర్లలోని సహృదయ వృద్ధాశ్రమంలో పట్టణానికి చెందిన చింతల శ్రీకాంత్ వీణ దంపతుల కుమార్తె చింతలభవిష్య బ్రాహ్మణి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అల్పాహారం, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సోము సావిత్రమ్మ, యుగంధర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా స్వామి అయ్యప్ప దేవాలయ నిర్మాణం

**నేరేడుచర్లటౌన్ మే 23 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో శ్రీవిజయదుర్గ ఆలయం సమీపంలో స్వామి అయ్యప్ప దేవాలయం నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఆలయ నిర్మాణానికి స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త కొణతం కృష్ణారెడ్డి సంధ్యదంపతులు 14 కుంటల స్థలాన్ని విరాళంగా ఇవ్వగా స్థానిక దాతల సహకారంతో సుమారు రూ.1 కోటి 50 లక్షలతో నిర్మాణ పనులు చేపట్టగా పనులు వేగవంతంగా జరుగుతునా ్నయి. ఈ ఆలయ నిర్మాణం పూర్తయితే స్వామి అయ ్యప్ప భక్తులకు అన్ని హంగులతో కూడిన ఆలయం అందుబాటులోకి రానుంది. ఆలయ నిర్మాణం త్వరితగతినపూర్తి కావడానికి ఆలయ నిర్మాణ కమిటితో పాటు పలువురు అయ్యప్ప భక్తులు కృషి చేస్తున్నారు.

# మంత్రుల చిత్రపటాలకు జూనియర్ పంచాయితీ కార్యదర్శుల పాలాభిషేకం

**పెన్‌పహాడ్, మే 23, ప్రభాతవార్త:**



జూనియర్ పంచాయితీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మండలంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ శ్రమను గుర్తించి ఇచ్చిన మాట ప్రకారం తమను రెగ్యులరైజేషన్ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల రమేస్, దివ్యబారతి, సతీష్, సోమయ్య, శివ, లావణ్య, విజయ్, మునీర్, జాని, రాజేష్, క్రిష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు అండగా ప్రభుత్వం

**దేవరకొండ,23మే,ప్రభాతవార్త :**



భూనిర్వాసితులకు అండగా ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే రవావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలం విరాబోయినపల్లి కెనాల్ కింద ముంపుకు గురైన 11మంది నిర్వాసితులకు 40లక్షల 891రూపాయల చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ ముంపుకు గురైన గ్రామాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రతిఎకరాకు సాగు, తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. డిండి, నక్కలగండి ప్రాజెక్టులు ,5లిఫ్టులు పూర్తి అయితే రాష్ట్రంలో ఎక్కువ రిజర్వాయర్లు గల నియోజకవర్గంగా దేవరకొండ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో గోపిరాం, ఎంపిపి మాధవరం సునీత జనార్ధన్‌రావు, జెడ్పీటిసి కేతావత్ బాలునాయక్, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, ఎంపిటిసి తిరుపతి, మాధవరం జనార్ధన్‌రావు, బొడ్డుపల్లి కృష్ణ,తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల సాగుతో అదనపు ఫలసాయం

**త్రిపురారం,23మే,ప్రభాతవార్త :**



రైతులు,మహిళలు వ్యవసాయ ఆధారిత రంగాలైన కూరగాయల సాగుతో అదనపు ఫలసాయం పొందవచ్చని కంపసాగర్ కృషి విజ్ఞన కేంద్రం కార్యక్రమాల సమన్వయ కర్త డాక్టర్ శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక కెవికె నాబార్డ్ సహకారంతో కూరగాయల సాగులో అధునాతన సేద్యం,మార్కెటింగ్‌పై నిర్వహిస్తున్న 3రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వ్యవసాయ అనుబంధ రంగాలలో ఆకుకూరలు, కూరగాయల సాగులో నూతన హైబ్రీడ్ వంగడాలపై రైతులు అవలంభించవలసిన యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్, శివప్రసాద్, రాములమ్మ, పల్లవి,తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల ఊసే లేదు నిలిచిపోయిన నిర్మాణాలు

## కాగితాలకే పరిమితమైన ఇంకుడు గుంత నిబంధన

## రెండేళ్ల నుంచి వీటి ఊసే లేకుండా పోయింది

*శాలిగౌరారం 23 (ప్రభాతవార్త)*

భూగర్భ జలాల పెంపునకు ఉపాధిహామీ పథకం కింద ఇంకుడు గుంతల నిర్మాణాల ప్రక్రియ వేగంగా సాగేది. రెండేళ్ల నుంచి వీటి ఊసే లేకుండా పోయింది. ఎవరైనా స్వచ్ఛందంగా తవ్వుకునేందుకు ముందుకొచ్చిన ప్రభుత్వం బిల్లులు ఇవ్వడం లేదంటున్నారు. ఈ ప్రక్రియ దాదాపు మరుగున పడిపోయింది. ఈ క్రమంలో వృధా నీటిని ఒక చోటికి చేర్చితే భవిష్యత్తు తరాలకు నీటి సమస్య తలెత్తకుండా ఉంటుందని పలువురు మేధావులు పేర్కొంటున్నారు. భవిష్యత్తులో రానున్న నీటి సమస్యను ఎదుర్కోనేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. వర్షపు నీరు ఒక చోటికి చేరే ప్రాంతంలోనే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి. ప్రతి గుంత 1.2 మీటర్ల పొడవు, 1.2 మీటర్ల వెడల్పు, 1.8 మీటర్ల లోతు కలిగి ఉండాలి. అడుగు భాగంలో ఫీటున్నర మందం బెండదు రాళ్లు దానిపై 40 ఎంఎం ఫీటున్నర కంకర వేసుకోని ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఇది వరకు ఇంకుడు గుంతల నిర్మాణం జిల్లాలో ఉద్యమంలా సాగింది. గ్రామాల్లో ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, నీటి ట్యాంకుల పక్కన, కులాయిల వద్ద వీటిని నిర్మించారు. వృధాగా పోయే నీటిని వాటిల్లోకి మళ్లించడం ద్వారా చుట్టు పక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెంపొందేవి. ఉపాధిహామీ కూలీలు వీటిని నిర్మించేవారు. ఒక్కో గుంత నిర్మిస్తే ప్రభుత్వం రూ.6500 చెల్లించేది. ప్రస్తుతం డబ్బులు ఇవ్వని కారణంగా నిర్మాణ ప్రక్రియ మూలకు చేరింది. ఉద్దేశం మంచిదే అయినా వాటి గురించి అవగాహన కల్పించేవారు లేకుండా పోయారు. దీంతో జిల్లాలో లక్ష్యం నెరవేరలేదు. రెండేళ్ల క్రితం ముమ్మరంగా చేసి ఉంటే వంద శాతం పూర్తయ్యేది. సక్రమంగా డబ్బులు మంజూరు కాకపోవడంతో అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి ప్రజలతో తవ్వించలేకపోయారు. జిల్లా వ్యాప్తంగా ఇంకా సుమారు 14236 ఇంకుడు గుంతలు ప్రారంభానికి నోచుకోలేదు. పురోగతిలో ఉన్నవి సైతం పూర్తి చేయలేదు.

# 26న మంత్రుల పర్యటను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ క్రైం, మే 23 (ప్రభాతవార్త)*

ఈనెల 26న మిర్యాలగూడ నియోజకవర్గానికి రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డిలు పర్యటించనున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. మంగళవారం స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపు మైదానంలో ఆత్మీయ సభ ఏర్పాట్లను మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థికశాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డిల చేతులమీదుగా వేములపల్లిలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభం, మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి 200 పడక గదుల భవన నిర్మాణానికి శంకుస్థాపన, ఇందిరమ్మకాలనీలో బస్తీ దవాఖాన ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఎన్ఎస్‌పి క్యాంపు మైదానంలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పట్టణ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



మంత్రుల పర్యటన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వారి వెంట ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్‌గౌడ్, నాయకులు ఇంజం శ్రీధర్, ఖాదర్, ఏడుకొండలు, బిక్షంయాదవ్, సర్పంచ్ రామచందర్‌నాయక్‌లున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం: ఎంపీపీ నెమ్మాది బిక్షం

*పెన్‌పహాడ్, మే 23, (ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలోనే పేదలకు మెరుగైన వైద్యం అందిస్తుందని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జన ఆరోగ్య సమితీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మహిళా ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని చేపట్టి వారికి రకాల వైద్య సేవలను అందిస్తుందని అదేవిధంగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో ప్రతి మంగళవారం వివిధ గ్రామాల నుండి విచ్చేస్తున్న మహిళల సౌకర్యార్థం ఉచిత భోజన వసతి కూడా కలిపించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు ఊరుకొండ జానకమ్మ, రాదాకృష్ణ, జూలకంటి వెంకట్‌రెడ్డి, డాక్టర్ స్రవంతి, హెచ్ఈఓ చంద్రశేఖర్‌రాజు, సిబ్బంది సుజాత, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షునిగా జూకంటి వెంకటేష్

*ఆలేరు, మే 23, (ప్రభాతవార్త):*



ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన జూకంటి వెంకటేష్ సన్ ఆఫ్ బీరప్పను మహేంద్ర యువసేన ఆలేరు పట్టణ అధ్యక్షులుగా గొంగిడి నిలయంలో రాష్ట్ర టేస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన గొంగిడి నిలయంలో మహేంద్ర యువసేన వ్యవస్థాపకులు తాళ్లపల్లి నాగరాజు నియామకపత్రంను మంగళవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించి యువతకు ఎల్లప్పుడూ సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మొరిగాడి వెంకటేష్, పత్తి వెంకటేష్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, బింగి గణేష్, జూకంటి అనిల్, అంజన్‌కుమార్, ఎండి ఫయాజ్, దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

*గుండాల (ప్రభాతవార్త):*

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేస్తున్న సీఎం కేసీఆర్ చిత్రపటానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల



ప్రజాపరిషత్ అధ్యక్షురాలు తాండ్ర అమరావతి శోభన్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దార సైదులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసచారి, మారోజు రాజుప్రియాంక, బాలలక్ష్మి, సైదులు, నూరొద్దీన్, డి.రాజు, మధు, రమేష్, మౌనిక, రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా రామునాయక్

*చందంపేట,23మే,(ప్రభాతవార్త):*

చందంపేట మండలంలోని పొగిళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కరంతోత్ రాము నాయక్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. చిత్రియాల పిఏసిఎస్ చైర్మన్ జాలె నరసింహారెడ్డి మంగళవారం ఆయన నివాసంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి కార్యకర్త సైనికునివలె పని చేయాలన్నారు. దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం అని అన్నారు.



ఈ కార్యక్రమంలో నరేష్ సంజీవ, రమేష్,శంకర్, మధు, నాగరాజు, విజయ్, నరేష్, జయంత్ ,నరహరి, నరేష్, ఉన్నారు.

# సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*శాలిగౌరారం 23 (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శులు మంగళవారం పాలాభిషేకం చేశారు. పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తానని చెప్పడం సంతోషకరంగా ఉందని కార్యదర్శులు తెలిపారు. మంగళవారం రాజమండ్రిలో మహానాడు ... ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లి అశోక్, ప్రధాన కార్యదర్శి చింత నరేందర్, కోశాధికారి సయ్యద్ జాన్, నాగరాజు, వెంకన్న, అంజలి, బాలరాజు, మహేష్, రవితేజ, శివకుమార్, శ్రీకాంత్, రాజేందర్, అనిల్, మేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*మిర్యాలగూడ క్రైం, మే 23 (ప్రభాతవార్త)*

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామం వద్ద చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్లోని పల్నాడు జిల్లా గురజాలకు చెందిన మంచికంట్ల



వాసు(45) వ్యక్తి గత పనులపై మిర్యాలగూడకు కారులో వస్తుండగా మండలంలోని కొత్తగూడెం గ్రామ శివారులో కారు అదుపు తప్పి పల్టీకొట్టింది. ఈ ఘటనలో వాసు అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవర్ శ్రీనివాస్ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి గాయపడిన శ్రీనివాస్‌ని వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సౌకర్యాల కమిటి సభ్యులుగా వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ అర్బన్, మే 23 (ప్రభాతవార్త)*

తెలుగు ప్రజల పండుగ తెలుగుదేశం పార్టీ మహానాడు 2023 ఈనెల 27,28 తేదీల్లో రాజమండ్రిలో నిర్వహిస్తున్నారని టిడిపి జాతీయ క్రమశిక్షణ కమిటి సభ్యులు, నల్లగొండ పార్లమెంట్ పరిశీలకులు, మిర్యాలగూడ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం రాజమండ్రిలో మహానాడు నిర్వహణ కమిటి సమావేశం జరిగిందన్నారు. మహానాడును విజయవంతం చేసేందుకు వివిధ కమిటీలను నియమించడం జరిగిందని తెలిపారు. మహానాడు సౌకర్యాల కమిటి సభ్యులుగా బంటు వెంకటేశ్వర్లును నియమించినట్లు నిర్వహణ కమిటి కన్వీనర్ తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులు బంటు వెంకటేశ్వర్లు నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధిహామీ చట్టాన్ని పరిరక్షించాలి

*పెన్‌పహాడ్, మే 23, (ప్రభాతవార్త):*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ చట్టాన్ని పరిరక్షించాలని దళిత బహుజన శ్రామిక యూనియన్ మండల ఇంచార్జి మీసాల పిచ్చయ్య అన్నారు. మంగళవారం మండల పరిదిలోని నాగుల పహాడ్ గ్రామంలో ఉపాది కూలీలతో కలిసి ఈ నెల 25 వరకు జరిగే ఇందిరా పార్కు వద్ద



నిర్వహించే దీక్షలను విజయవంతం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన దీక్షలు, రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. గ్రామీణ ఉపాదిహామీ చట్టం పరిరక్షణ కమిటీ పిలుపుతో కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాయిలి శేఖర్, మీసాల సోమయ్య, ఏపూరి నగేష్, రేణుక, లక్ష్మీ, వెంకన్న, మామిడి మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

భువనగిరి ప్రభాతవార్త:

భువనగిరి పార్లమెంట్ సభ్యులు, ఏఐసిసి మెంబర్ మరియు మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 60వ జన్మదిన వేడుకలు భువనగిరి పట్టణంలో కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ఐ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 23వ వార్డు కౌన్సిలర్ పడగల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్, జాంగిర్ పాల్గొని రోగులకు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్ఎస్‌యుఐ కార్యకర్త నుండి ఎమ్మెల్యేగా మంత్రిగా ఎఐసిసి మెంబర్‌గా అన్నా అంటే నేనున్నానంటూ ఆపదలో ఆదుకుంటూ పేద ప్రజల ప్రజానాయకుని ఎదిగిన కోమటిరెడ్డి మరిన్ని జన్మదిన కార్యక్రమాలు జరుపుకోవాలని కోరుతూ జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కైరం కొండ వెంకటేష్, వీరపాక నరసింహ, సల్లావుద్దీన్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరు రాజు, జిల్లా సేవాదళ్ చీఫ్ పిట్టల బాలరాజు, మాజీ కౌన్సిలర్ దేవరకొండ



శ్రీనివాసాచారి, గుర్రాల జిల్లా ఎసీస సెల్ కన్వీనర్ దాసరి మధు, గ్యాస్ చిన్న సురేందర్, వేణుగోపాల్ నరేష్, నాగరాజు, విజయశానూర్, ప్రభాకర్, నర్సింగరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం

మోత్కూరు ప్రభాతవార్త:

మంగళవారం ఏఐసీసీ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఇటీవల భారీ ఈదురుగాలులతో కురిసిన అకాల వర్షానికి మోత్కూరు మున్సిపాలిటీ పరిధిల కొండాపురం 9వ వార్డుకు చెందిన బీసు వెంకటయ్య, బీసు రాములకు చెందిన ఇండ్ల యొక్క పైకప్పు(రేకులు) పూర్తిగా ధ్వంసం అయ్యి నిరాశ్రయులైన ఆ కుటుంబాలను టీపీసీసీ రాష్ట్ర నాయకుడు ఈటికాల చిరంజీవి పరామర్శించి బాధితులకు రూ.11వేలు ఆర్థిక సాయం, వీసు వెంకటయ్య గత కొన్ని రోజులుగా పక్షవాతం బారిన పడి ఇంటికె పరిమితమైనందున ఆయన మందుల ఖర్చుల నిమిత్తం రూ.2వేలు, మన్నె లక్ష్మమ్మ మనవడు అనారోగ్యంగా ఉన్నందున తన ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.2వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మున్సిపల్ కౌన్సిలర్ కారుపోతుల శిరీష శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు జినుకల కనకయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మందుల సురేష్, యూత్ కాంగ్రెస్ మండల



అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న గౌడ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మన్నె బాలకృష్ణ, చిప్పలపెల్లి పరశురాం, కడారి నవీన్, మన్నె సతీష్, బీసు రామ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో అఖిలపక్షాలు కాస్త అరాచక పక్షాలుగా మారాయి

మోత్కూరు ప్రభాతవార్త:

తుంగతుర్తి నియోజకవర్గంలో అఖిలపక్షాలు కాస్త అరాచక పక్షాలుగా మారి అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు (ఓయూ) మర్రి అనిల్‌కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రజలకు అసత్యాలను ప్రచారం చేసి నమ్మించాలని విశ్వప్రయత్నం చేస్తున్నాయని, తుంగతుర్తి ఎమ్మెల్యే హింసా రాజకీయాలు చేస్తున్నాడని, దాడులకు పాల్పడుతున్నాడని, అక్రమంగా సంపాదిస్తున్నడని వారికి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారని, ఈ విధంగా పని కొట్టుకొని కొడ్డి గుడ్డు మీద ఈకలు పీకుతూ, కాలకూట విషాన్ని ప్రచారం చేస్తే ప్రజలు నమ్ముతారనుకుంటే అది వారి మూర్ఖత్వమే అవుతుందన్నారు. ఈ నియోజకవర్గంలో దాడులు, హత్యా రాజకీయలు చేసే సంస్కృతి ఏ పార్టీకి ఉందనే విషయాన్ని ప్రతిఫకాలు ఈసో కాల్ల్ అఖిలపక్షాల నాయకులకు అవగాహన ఉంటే బాగుంటుందన్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజా ఆగ్రహానికి గురై కాలగర్భంలో కలిసిపోక తప్పదు అని బిఆర్ఎస్ నాయకులు మర్రి అనిల్‌కుమార్ హెచ్చరించారు



# సిగ్ధా డెవలపర్స్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ధర్నా

భువనగిరి ప్రభాతవార్త:

బహార్ పేటకు పట్టణానికి చెందిన దండు లక్ష్మి, భర్త నర్సింగరావుల తండ్రి పాపయ్య పేరిట భువనగిరిలో సర్వే నెంబర్ 533/అలో నాలుగు ఎకరములు 33 గుంటల భూమి కలదని, ఆ భూమిని సిగ్ధా డెవలపర్స్ విజయేందర్‌రెడ్డికి డెవలప్మెంట్ చేయుటకు అగ్రిమెంట్ చేసుకున్నారని పాపయ్యకు ఆరుగురు సంతానములో ఒకరైన కూతురు లక్ష్మికు వారసత్వవాట ఇవ్వకుండానే కుటుంబీకులు అక్రమంగా డెవలప్మెంట్‌కు అగ్రిమెంట్ చేసుకున్నారని, ఈ విషయంపై ఆమె భువనగిరి సివిల్ కోర్టులో పార్టిషన్ ఓ.ఎస్ నెంబర్ 206/2019లో కేసు వేశారు. దీనితో సదరు రియాలర్ట్ వీరిని పిలిపించి న్యాయపరంగా మీకు రావలసిన వారసత్వ వాటా కింద భూమికి బదులుగా ప్లాట్లు ఇస్తానని ఒప్పుకోగా అందులో భాగంగా 200 గజాల ప్లాట్‌ను నెంబర్ 284 డాక్యుమెంట్ నెంబర్ 10652 రిజిస్ట్రేషన్ చేశారు. ఇటీవల మిగతా భూమిని ఇవ్వాలని కుటుంబ సమేతంగా



వెంచర్‌లోకి వెళ్లగా వారి అనుచరులు, సిబ్బంది దుర్భాషలాడి నానా బూతులు తిట్టి మాదిగ కులం పేరుతో తిట్టడంతో న్యాయం కోసం బాధితులు దళిత ఐక్యవేదికను న్యాయం చేయాలని వేడుకున్నారు. దీనితో దళిత ఐక్యవేదిక ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు.

# ఈతకొడుతూ యువకుడు మృతి

వలిగొండ ప్రభాతవార్త:

బావిలో ఈత కొడుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని గోకారం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామానికి చెందిన పొరెపల్లి అచ్చయ్య కుమారుడు పొరేపల్లి నరేష్(30) వృతి రిత్య సెంటరింగ్ పని చేస్తూ జీవిస్తూంటాడు. మంగళవారం తన స్నేహితుడు ఊదరి శ్రీకాంత్‌తో కలిసి ఏపీ 29ఎస్2225 బైక్‌పై వలిగొండ మండలంలోని గొకారం గ్రామ శివారులోని మద్దెల లక్ష్మయ్య బావిలో ఈతకొట్టడానికి వచ్చి ఈత కొడుతూండగా ఊపిరి ఆడక నిటమునిగి చనిపోయాడా. మృతుని తండ్రి అచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని పోస్టుమార్టంకు పంపిచడం జరిగిందని ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.



# ఎంపీడీవో కార్యాలయం సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రికి ఆత్మకూర్(ఎం) మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయంలో పాలాభిషేకం, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు మేడి స్వామి, ప్రధాన కార్యదర్శి సిహెచ్.జనరంజన్, కోశాధికారి పెండెం విగ్నేష్, ఉపాధ్యక్షులు ఎస్‌కే.హనీషా బేగం, సంయుక్త కార్యదర్శి పెండెం నవీన్, ప్రధాన సలహాదారు నిలిగొండ శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, అంభోజు శేఖర్, హరీష్, మచ్చేందర్, రమేష్, స్వాతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన ఉపాధ్యాయునికి తోటి ఉపాధ్యాయులు చేయూత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని పొద్దుటూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పని చేస్తు,న్న ఎల్‌పీహెచ్ నభి షరీఫ్ అకాల మరణం చెందగా తోటి ఉపాధ్యాయు ఎకమై తలో చేయివేసి రూ.లక్ష సమకూర్చి మంగళవారం ఎంఈఓ శ్రీధర్ అతని కుటుంబ సభ్యులను ఓదార్చి భరోసానిచ్చి రూ.లక్ష అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ ఆనంద్, ఆలకుంట్ల శ్రీనివాస్, అన్నె నరేందర్‌రెడ్డి, మేడి యాదయ్య, చుక్క రమేష్, చంద్రశేఖర్, అయాజ్ అహ్మద్, పట్నాల కుమారస్వామి, గంటెపాక స్వామి, కోలను శ్రీనివాస్, సంతోష్, సమీర తదితరులు పాల్గొన్నారు.

# శీతల పరమేశ్వరి పున:ప్రతిష్ట, రేణుక ఎల్లమ్మ కళ్యాణ కర్రపత్రం ఆవిష్కరణ

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ పట్టణంలో ఈనెల 29నుండి జూన్ 1 వరకు జరిగే శీతల పరమేశ్వరి బ్రోడ్రాయి పున:ప్రతిష్ట శ్రీరేణుక ఎల్లమ్మ కళ్యాణ నిర్వహించడం జరుగుతుంది. అందుకు సంభందించిన కరపత్రాన్ని మంగళవారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు కుంభం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ఎంపీపీ నూతి రమేష్‌రాజు, వైస్ ఎంపీపీ బాతరాజు, ఉమ్మబాలనర్సింహ, ఎంపీటీసీలు పలుసం రమేష్, కుందారపు యశోధ, కోమరయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని మోత్కూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సుగుణ సూపర్ మార్కెట్‌ను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు తెడ్డు భాస్కర్, బత్తుల శ్రీను, రాముగౌడ్, శంకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల పరిశీలన

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా మున్సిపాల్టీ పరిధిలోని 6,7వ వార్డులలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కౌన్సిలర్లు శ్రీలత, సరళ, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులలోని మురికి కాలువలు శుభ్రం చేయించి కంపచెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మి మృతి పట్ల సిపిఐ నాయకుల సంతాపం

మిర్యాలగూడ రూరల్, మే 23 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం జంకుతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఇండస్ట్రీయల్ ఏరియాకు చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త కొర్ర లక్ష్మి అనారోగ్యం భారినపడి సోమవారం మృతి చెందింది. లక్ష్మి మృతదేహానికి మంగళవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు సందర్శించి నివాళులర్పించారు. నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఐ పార్టీలో సాధారణ సభ్యురాలిగా ఉన్న లక్ష్మి మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన వెంట సింహాద్రి, దుర్గమ్మ, వెంకన్న, రాజులున్నారు.

## బిఎల్ఆర్ అధ్వర్యంలో కోలాట బృందానికి చీరెలు, గజ్జెలు అందజేత



తుంగపాడ్(మిర్యాలగూడరూరల్), మే 23 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామంలో శ్రీకోదండ రామచంద్రస్వామి ప్రతిష్ట మహోత్సవ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా తుంగపాడ్‌లో కోలాటం నేర్చుకున్న మహిళలకు బిఎల్ఆర్ బ్రదర్స్ అధ్వర్యంలో చీరలు, గజ్జెలను మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం స్మారక భవనం నిర్మాణ పనుల పరిశీలన

అర్వపల్లి 23 ప్రభాతవార్త



అర్వపల్లిలో నిర్మిస్తున్న మల్లు స్వరాజ్యం స్మారక భవన నిర్మాణ పనులను మంగళవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే స్వరాజ్యం పేరున భవనాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు తరుగు పేరుతో కోత విధించడం సరైనది కాదన్నారు. లారీల కొరతను తీర్చాలని ధాన్యం కొనుగోలును పూర్తి చేయాలని తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. రైతులకు ధాన్యం బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, అబ్బులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు షెడ్లను అడ్తీ అసోషియేషన్ దారులకు ఇవ్వండి

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



తిరుమలగిరి మార్కెట్‌లో ఉన్న అన్ని షెడ్లను ఖరీదుదారులు, కమిషన్‌దారులకు ఇవ్వాలని అడ్తీదారుల అసోషియేషన్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి కార్యదర్శి సురేష్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోషియేషన్ నాయకులు మాట్లాడుతూ మార్కెట్‌లోని పెద్ద షెడ్ ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ కోసం కేటాయించగా చిన్న షెడ్లను కూడా వాటికే కేటాయిస్తున్నట్లు సమాచారం ఉందని మొత్తం షెడ్లు ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి అప్పగించడం వలన రోజు మార్కెట్‌కు వస్తున్న ఐదు నుంచి పది వేల బస్తాల ధాన్యం రైతులు చిన్న షెడ్లలో పోసుకొని తూకాలు వేసుకుంటున్నారని చెప్పారు. అకాల వర్షం వచ్చినట్లయితే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. హమాలి సంఘం కూడా షెడ్లను ఖరీదుదారు, కమిషన్‌దారులకు అప్పగించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ హై పవర్ కమిటీ సభ్యులు సామ అంజనేయులు, గజ్జి ఉపేందర్, పర్వీరాల సుధాకర్, గజ్జెల శేఖర్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, సోమేష్, హమాలి సంఘం అధ్యక్షులు రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నాగారం 23 ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్దీకరిస్తూ రెగ్యులరైజేషన్ చేయాలని సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం నాగారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు నాగారం మండల కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు కొమ్ము అరుణ్ మాట్లాడుతూ కార్యదర్శుల కష్టాన్ని గుర్తించి రెగ్యులరైజేషన్ చేయాలని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శోభన్, శ్రీనివాస్, భవాని, సతీష్, వీరేందర్, వెంకటేష్, సంతోష్, .ఇందగిరి, గోపి, శివ, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అంతజేత

నాగారం 23 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన గోదదాటి సైదులుకు సిఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరైన లక్ష ఇరవై ఐదు వేల రూపాయల చెక్కును మంగళవారం తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ తిరుమలగిరిలోని తన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు ఈదుల కిరణ్‌కుమార్, దర్శనం శేఖర్, వంగూరి శేఖర్ తదితరులు ఉన్నారు.

## పంచాయతీ సిబ్బంది మల్లయ్యకు సన్మానం

నాగారం 23 ప్రభాతవార్త



పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా నాగారం మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనులను చాకచక్యంగా నిర్వహించిన పంచాయతీ సిబ్బంది మల్టీపర్పస్ వర్కర్ చిప్పలపల్లి మల్లయ్యను మంగళవారం ఎంపిడిఓ శోభరాణి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల నిర్వహణలో పంచాయతీ సిబ్బంది శ్రమ ఎనలేనిదని కొనియాడారు. సన్మానించిన వారిలో ఎంపిఓ ధార శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీలు అరుణ్, అంబేద్కర్, బిఆర్ఎస్ నాయకులు చిప్పలపల్లి సోమయ్య తదితరులు ఉన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధే సిఎం కెసిఆర్ ధ్యేయం

నూతనకల్ 23 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారని తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల కేంద్రం నుండి వెంకేపల్లి వరకు ఎంఆర్ఆర్ నిధులు 3 కోట్ల 48 లక్షల వ్యయంతో, సిఆర్ఆర్ నిధి 3 కోట్ల వ్యయంతో మండల కేంద్రం నుండి లింగంపల్లి అడ్డరోడ్డు వరకు నిర్మాణం చేసే బిటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పాలకుల పాలనలో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారని స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రతి రోడ్డు కూడా జాతీయ రహదారిని తలపించే విధంగా పునర్నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. గ్రామంలో ఇది సిసి రోడ్డు నిర్మాణం చేపట్టిన విధంగానే ప్రతి గ్రామానికి బిటి తారు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారని అన్నారు. అంతకుముందు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పీటిసి కందాల దామోదర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపిడిఓ ఇందిరా, స్థానిక ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి, సర్పంచ్‌లు రాంరెడ్డి, మూడి లింగారెడ్డి, రామస్వామి, ఉషా రామకృష్ణరావు, ఎంపిటిసిలు రజిత లింగరాజు, నరేష్, నాయకులు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సాయిల్‌గౌడ్, మండల అధికార ప్రతినిధి, విద్యాసాగర్, సత్యనారాయణరెడ్డి, లింగమల్లయ్య, సైదులుగౌడ్ పాల్గొన్నారు.

## అంబటిని కలిసిన చేయూత చైర్మన్ మనోజ్

నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖామాత్యులు అబటి రాంబాబు హైద్రాబాదుకు వెళుతూ మార్గమధ్యలో వివేరా వద్ద బసచేశారని తెలియగా చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ యువ నాయకుడు చిరుమర్తి మనోజ్‌కుమార్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాలు మరియు పుష్ప గుచ్ఛాలను అందజేసి సన్మానించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల యువజన పార్టీ అధ్యక్షుడు



పుల్లెంల వెంకట్, పట్టణ శాఖ అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, రాగిరి శివశంకర్, తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త



జూనియర్ పంచాయితి కార్యద ర్శులను రెగ్యులర్ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన నిర్దేశాలతో తమ జీవితాలలో వెలుగునింపారని మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిడిఓ యాదగిరిల సమక్ష ంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తమ వినతులను ఆయన వద్దకు చేర్చినందుకుగాను ఎంపిపిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిఓ సత్యనారాయణ, పిఆర్ ఏఈ మోహన్, తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కృష్ణయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామీణ వైద్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటలు రాత్రింబగళ్లు అందుబాటులో ఉండి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన గ్రామీణ వైద్యులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు సంఘం మండల అధ్యక్షుడు



పెండెం రవి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, కోశాధికారి లక్ష్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజకుమార్, బాలయ్య, పెంటయ్య, సంతోష్, కృష్ణ, సత్యం, దుర్గయ్య, ఎల్లేష్, లక్ష్మణ్, శివయ్య, కృష్ణ, లక్ష్మయ్య, నరేష్, నాగేష్, రవి, యూసుఫ్, షరీఫ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 287వ రోజుకు చేరుకున్న రిలే దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం 287వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు బింగి లక్ష్మీపతి, ఇంజ నరేష్, గంధమల్ల వెంకటేశం, చల్లురి చిన్న పోచయ్య, కలకుట్ల కొమురయ్య, సీసీ శ్రీపతి, కటకం నగేష్, కటకం శివ, బల్ల నరహరి, కటకం ప్రశాంత్, కటకం గణేష్, శ్యామలాభాస్కర్, గణపురం నర్సింహులు, కుందనపల్లి రాజు, లెల్లెపాటి పాపిరెడ్డి, ఎండి. హుసేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తాటి ప్రభాకర్, పాముసత్తయ్య, ఆడెపు శ్రీశైలం, కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల(జెఎసీ) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## మూల్యాంకనానికి సిద్ధమవుతున్న విశ్వవిద్యాలయం

నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం న్యాక్ రెండవ విదత మూల్యాంకనానికి సిద్ధమవుతోంది. మెరుగైన ర్యాంకింగ్ తో విశ్వవిద్యాలయం ప్రతిష్ట మరయిఉ గుర్తింపునకు ఇది దోహద పడుతుందని ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ నెల 24,25, 26 మూడు రోజులుపాటు న్యాక్ బృందం గత ఐదు విద్యా సంవత్సరాల విశ్వవిద్యాలయ కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారని, ఈ ప్రక్రియ అనంతరం పనితీరును బట్టి గ్రేడింగ్ ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. ఇంతవరకు చేపట్టిన ఎన్నో మంచి కార్యర్కమాల నేపథ్యంలో ఉత్తమ ర్యాంకునే ఆశిస్తున్నట్లు ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. అన్ని శాఖల సన్నధత కార్యక్రమాలను ఆయన స్వయంగా పర్యవేక్షించి ఆధ్యాపకులకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని రఘునాధపురం గ్రామంలో అభివృద్ధి పనులలో భాగంగా మంగళవారం కటిక వెంకటేష్ ఇంటి నుండి ఎలగందుల కుమార్ ఇంటి వరకు అంతర్గత మురికి కాలువల నిర్మాణం పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్, ఉపసరపంచ్ పల్లె ప్రవీణ్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, వార్డు మెంబర్ బొమ్మ నరేష్, బుడిగ పెంటయ్య, ఎలగందుల వెంకటేస్, కలకుంట్ల కొమురయ్య, చెన్న నర్సింగారావు, చెనన శ్రీనివాస్, ఎలగందుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన బుడిగజంగాలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట ఎస్ఐ సుధాకర్‌రెడ్డిని మంగళవారం బుడిగే జంగాలు చేనేత శాలువాతో సత్కరించారు. మోతె నర్సింలు, మోతే భద్రయ్య, మోతే మల్లయ్య, జనార్ధన్, వానరాసి చంద్రం, మోతె యాదగిరి, పత్తి నర్సయ్య, బుడుగే జంగాలకు చెందిన కాలనీవాసులు నిమిలా, రాజాపేటకు చెందిన వారు ఎస్ఐ సుధాకర్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు.



### దళితుల సమిష్టి భూదాన్ గొడవపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని బొందుగుల గ్రామంలోఓని దళితుల సమిష్టి భూదాన్ భూమి కోసం పోరాటం చేస్తున్న గోల్లూరి నరహరిపై పలువురి దాడి చేశారని, రాజాపేట పోలీస్ స్టేషన్‌లో దాడి చేసిన దుండగులపై మంగళవారం నరహరి ఫిర్యాదు చేశారు. ఆయనకు పలువురు మద్దతు తెలిపారు. రాగిచర్ల గడ్డ ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఉన్నారు.

## దత్తాయపల్లిలో ఘనంగా బొడ్రాయికి చంద్రపట్నం

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో మంగళవారం నాభిశిల పున:ప్రతిష్ట, దుర్గమ్మ పండుగ సందర్భంగా గ్రామ ఆస్థాన పురోహితుడు, సర్పంచ్ వెన్నుకూచి రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో రుత్వికుల బ్రహ్మశ్రీ నరసింహ శర్మ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా నాలుగోవ రోజు సందర్భంగా సాయంత్రం బొడ్రాయికి చంద్రపట్నం, బోనాలు, బొడ్రాయి జీవితచరిత్ర వేషధారణలో బైండ్ల వారిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పొలిమేర రతిపోసి, బలిచల్లే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఉపసర్పంచ్ సిద్ధారెడ్డి, వార్డు సభ్యులు ప్రేమలత చంద్రరెడ్డి, పోషమ్మ, మల్లేష్, కేతమ్మ, నర్సమ్మ బొందయ్య, కృష్ణ, చంద్రయ్య, మాజీ సర్పంచ్ రమేష్, గొప్ప లింగారెడ్డి, బీరకాయల అనిల్‌కుమార్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, కాకారపు బాల్‌రెడ్డి, చిలక శ్యాంసుందర్, కాకారపు జయసింహారెడ్డి, సిరిపురం రామలింగం, కుందారం జగన్, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, రాజయ్య, రామ్‌రెడ్డి, బాలయ్య, చంద్రయ్య, విష్ణు, శ్రీనివాస్, కృష్ణ, గణేష్, వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దత్తాయపల్లిలో ఘనంగా బొడ్రాయికి చంద్రపట్నం

తుర్కపల్లి ప్రభాతవార్త:

మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో మంగళవారం నాభిశిల పున:ప్రతిష్ట, దుర్గమ్మ పండుగ సందర్భంగా గ్రామ ఆస్థాన పురోహితుడు, సర్పంచ్ వెన్నుకూచి రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో రుత్వికుల బ్రహ్మశ్రీ నరసింహ శర్మ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా నాలుగోవ రోజు సందర్భంగా సాయంత్రం బొడ్రాయికి చంద్రపట్నం, బోనాలు, బొడ్రాయి జీవితచరిత్ర వేషధారణలో బైండ్ల వారిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పొలిమేర రతిపోసి, బలిచల్లే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఉపసర్పంచ్ సిద్ధారెడ్డి, వార్డు సభ్యులు ప్రేమలత చంద్రరెడ్డి, పోషమ్మ, మల్లేష్, కేతమ్మ, నర్సమ్మ బొందయ్య, కృష్ణ, చంద్రయ్య, మాజీ సర్పంచ్ రమేష్, గొప్ప లింగారెడ్డి, బీరకాయల అనిల్‌కుమార్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, కాకారపు బాల్‌రెడ్డి, చిలక శ్యాంసుందర్, కాకారపు జయసింహారెడ్డి, సిరిపురం రామలింగం, కుందారం జగన్, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, రాజయ్య, రామ్‌రెడ్డి, బాలయ్య, చంద్రయ్య, విష్ణు, శ్రీనివాస్, కృష్ణ, గణేష్, వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసుధన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు మోహన్‌బాబునాయక్, ప్రతిభ రాజేష్ నాయక్, సర్పంచ్ బానోత్ బిచ్చు నాయక్, మండల ఉప అధ్యక్షులు రాజారామ్‌నాయక్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అసద్ బీగ్, ఉపసర్పంచ్ వెంకటేష్, తుర్కపల్లి టౌన్ అధ్యక్షులు సోమల వెంకటేష్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, మండల నాయకులు మహిపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సురేందర్ నాయక్, రామ్ నాయక్, జూపల్లి తిరుపతి, వసదేవ్‌రెడిన, కొండా కిషన్, శ్రీను, వార్డు సభ్యులు ఆకుల సతీష్, వెంకటేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు పసుల సత్యనారాయణ, గురు శ్రీశైలం, మహేందర్ నాయక్, ప్రవీణ్, సంతోష్‌రెడ్డి, అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల వార్త విలేకరి మిడిదొడ్డి పరశురామ్ తల్లి లక్ష్మి నర్సమ్మ (87) గురువారం మృతి చెందింది. తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు హుస్సేన్, సీనియర్ నాయకుడు గంగాడి రాజిరెడ్డి, జయపాల్ రెడ్డి, నేతలు పైడి కుమార్, మండల రాజయ్యలు మృతురాలి కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## కరీంనగర్ జిల్లా బిజెపి నూతన కార్యవర్గ సభ్యులుగా శ్రీపతి చంద్రశేఖర్

గంగాధర ప్రభాతవార్త:



మండల పరిధిలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు శ్రీపతి చంద్రశేఖర్‌ను జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతం కోసం అదేవిధంగా బిజెపి పార్టీని ప్రజలకు చేరువ చేయడం,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం కోసం కష్టపడి పని చేస్తానని అన్నారు. ఎన్నికకు సహకరించిన కరీంనగర్ ఎంపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌కు, మాజీ మంత్రి సుద్దాల దేవయ్యకు, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క గాలన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్‌రావు, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్‌కుమార్, కోల అశోక్, మండల కార్యదర్శులకు ధన్యవాదాలు తెలిపారు.

## జమ్మికుంటలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



సోమవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభించిన నేపథ్యంలో మంగళవారం జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సిఎం కేసీఆర్ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జమ్మికుంట మండల జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గుడి మనోహర్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్, మధు, సుమలత, శివ, రంజని, సంతోష్, సందీప్ రాజు, ఐలోని, శ్రీనివాస్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు బాలామృతం ప్లస్ అందించాలి

### - అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

గంగాధర ప్రభాతవార్త:



పిల్లలు లోప పోషన సమస్యలు ఎదుర్కోకుండా బాలమృతం ప్లస్‌ను అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. మంగళవారం గంగాధర మండలం గర్శకుర్తి సెక్టార్ పరిధిలో గట్టుబుత్కూర్ 1,2,3 అంగన్‌వాడి కేంద్రాల్లో నిర్వహించే పిల్లల పెరుగుదల పర్యవేక్షణ రోజు కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్ ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, పిల్లల యొక్క బరువులు ఆహారపు అలవాట్లు (పోషకాహారం) వ్యక్తగత పరిశుభ్రతల గురించి వివరించారు. లోప పోషణతో బాదపడుతున్న పిల్లల వివరాలు వారి తల్లులను అడిగి తెల్సుకున్నారు. బాలామృతం ప్లస్ పిల్లలకు ఇస్తున్నారా అని అడిగి తెల్సు కున్నారు. బాలమృతం ప్లస్ యొక్క విశిష్టత గురించి తెలిపారు. మహిళలు పాటించా ల్సిన ఆరోగ్య సూత్రాల గురించి హెల్త్ డైరి యాప్ అందరూ డౌన్‌లోడ్ చేసుకో వాలని సూచి ంచారు. ఈ యాప్‌లో గర్భిణి బాలింతలు కిషోర్ బాలికలు తీసు కోవల్సి న జాగ్రత్తలు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ శైలజ శ్రీకాంత్, డిడబ్ల్యూఒ సంధ్యారాణి, డిపిఒ వీర బుచ్చయ్య, డిఆర్‌డిఒ శ్రీలత, వైస్ ఎంపిపి కంకణాల రాజగోపాల్‌రెడ్డి, ఎంపిడిఒ రాజీవ్ మల్హోత్ర, ఎంఇఒ, హెల్త్ ఆఫీసర్ ఏపిఎం పవన్ ఇతర సిబ్బందిపాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర ప్రభాతవార్త:



మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ స్వగృహంలో ఆరు మండలాల ఎమ్మార్వోలు, ఎంపిడిఒలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు షెడ్యూల్‌లో ఉన్న విధంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం మిడి డైరి ఫాం యూనిట్ల గురించి చర్చించారు. 58,59 జిఒను పకడ్బందిగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల ఎంపిడిఒలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ జడ్పిటిసి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ భోగం సుగుణ తండ్రి జక్కె రాజయ్య ( మాజీ వార్డు మెంబర్ ) మృతి చెందగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం మృతుని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, పాతకాల రమేష్, గాజుల భాస్కర్, మేడిపల్లి రవీందర్, మేనేజర్ భూపాల్ రెడ్డి, జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### -- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో పేద ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపుతున్నారని ఆయన అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాస్, దేశిని సదానందం, ఎలగందుల శ్రీహరి, డాక్టర్స్ సన జవేరియా, సందీప్, రత్నాకర్, శంకర్ రెడ్డి, ఏఎన్ఎం వాణిశ్రీ, కవిత, ఆశ వర్కర్లు, సిఎల్ఆర్‌పి మంజుల, ఆర్‌పి జెరిపోతుల సృజన, అంగన్‌వాడీ టీచర్స్ రమాదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## జేపిఎస్‌ల ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మల్యాల, ప్రభాత వార్త:



జూనియర్ కాంట్రాక్ట్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి ఆదుకుంటామని సిఎం కేసీఆర్ ప్రకటించడంతో మల్యాల మండలం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల పంచాయతీ కార్యదర్శులు అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం సిఎం కేసీఆర్ చిత్రపటంకు పాలాభిషేకం నిర్వహించారు. న్యాయమైన తమ డిమాండ్లకు సిఎం సహృదయంతో జేపిఎస్ బాధలను అర్థం చేసుకుని తమను రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఎంపిడివో వెంకటేశం, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, ఎంపివో వాసవి లను కూడా వారు కలిసి కార్యదర్శుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## జీలుగ, జనుము విత్తనాలను పంపిణీ చేసిన ఫాక్స్ చైర్మన్ సాగర్ రావు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం పోతారం సింగిల్ విండో పరిధిలోని గ్రామాల రైతులకు మంగళవారం ఫాక్స్ చైర్మన్ ఆయిలనేని సాగర్ రావు జీలుగా, జనుము సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాబోయే వర్షాకాలం పంటలకు గాను పొలాలు బలోపేతం తో పాటు దిగుబడులు అధికంగా వచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై జనుము, జీలుగా విత్తనాలను అందజేస్తుందన్నారు. రైతులు సకాలంలో పొంది సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. ఈ కార్య క్రమంలో పోతారం ఎంపిటిసి కొల్లూరి గంగాధర్, ఏఈఓ ప్రశాంత్, సింగిల్ విండో డైరెక్టర్లు, సీఈవో కంఠం గంగాధర్ పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన మంత్రి హరీష్‌రావు

**జూన్ 2 నుండి గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేసుకోండి**

**టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులకు మంత్రి ఆదేశాలు**



**భువనగిరి ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న కార్యక్రమాలపై మంత్రి హరీష్‌రావు జిల్లా కలెక్టర్‌తో, అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2 నుండి 21 రోజులపాటు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయడానికి సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి గర్భిణీ స్త్రీ పుట్టబోయే శిశువు కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, ఆ విషయాన్ని వారికి ఆరోగ్యశాఖ కార్యకర్తలు, సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలలో అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులను అదేవిధంగా ప్రాథమిక ఉప కేంద్రాల పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. పల్లె దవఖానాల నియామకాలు వారి శిక్షణ త్వరగా పూర్తి చేయించి విధులలోకి తీసుకోవాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను త్వరగా అందజేయాలని అన్నారు. అధికారులు ఎవరు అలసత్వం ప్రదర్శించకుండా లక్ష్యాన్ని విజయవంతం చేయాలని కోరారు. టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ తివారి, జిల్లా వైద్యశాఖ అధికారి, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి చిన్న నాయక్, ప్రోగ్రాం అధికారి పరిపూర్ణాచారి, బోనగిరి డివిజన్ అధికారి శిల్పిని, ప్రోగ్రాం అధికారులు సుమన్, కళ్యాణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేసిన అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు

**తిప్పర్తి, మే 23, ప్రభాతవార్త:** తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు అకస్మిక తనిఖీ చేసి రైతుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం నిల్వలు ఎక్కువగా ఉండడంతో ఈ సంవత్సరం మార్కెట్‌లోకి గత ఏడాది కంటే ఎక్కువగా రావడంతో మార్కెట్‌లో నిలువలు పెరిగిపోవడంతో లారీల కొరత ఉండడంతో టాక్టర్ల ద్వారా ధాన్యాన్ని గోదాములకు తరలించడంతో రైతుల దగ్గర మిల్లర్లు బస్తాకు ధాన్యాన్ని ఎక్కువగా తీసుకుంటున్నారని అధనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు పిర్యాదు చేయగా వ్యవసాయ అధికారి తాలు వడ్లను సర్టిపై చేసిన తర్వాత తీసుకోవడం జరుగుతుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహశీల్దార్ కృష్ణయ్యకు మిల్లర్లకు వ్యవసాయ అధికారులకు సూచించారు. అంతేకాకుండా చుట్టు ప్రక్కల ఉన్న గోదాములలో ఉన్న హమాలీలను కూడా పిలిపించి కొనుగోలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు కూడా అధికారులకు మిల్లర్లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ కృష్ణయ్య, ఏఈఓ సంతోషి, అవినాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



# అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి టి. హరీష్‌రావు**

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కేసిఆర్ న్యూట్రీషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు సూచించారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్లు, వైద్యారోగ్యశాఖ అధికారులు,ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఇప్పటికే తొమ్మిది జిల్లాలో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించే హెల్త్ డే రోజున మిగతా 24 జిల్లాలోని అన్ని శాసన సభ నియోజకవర్గ కేంద్రాల్లో అట్టహాసంగా న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 6.84లక్షల మంది గర్భిణీలకు వీటిని అందజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ కిట్ పథకాన్ని అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించగలిగామని, మాతాశిశు మరణాలను అరికట్టడంలో తెలంగాణ దేశంలోనే మూడవ స్థానంలో ఉందన్నారు. ఇదే కోవలో గర్భిణీలో రక్తహీనతను నివారిస్తూ, పుట్టబోయే శిశువులు ఆరోగ్యవంతంగా ఉండేలా ప్రభుత్వం ప్రస్తుతం న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయాలని నిర్ణయించిందన్నారు. న్యూట్రిషన్ కిట్ పంపిణీ కార్యక్రమం కూడా మంచి ఫలితాలను అందిస్తుందనే నమ్మకం ఉందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం భవనాల నిర్మాణాల ప్రగతి గురించి మంత్రి హరీష్‌రావు జిల్లాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంతభవనాలు మంజూరు చేసినందున, వాటి నిర్మాణాలకు అవసరమైన స్థలాలను కేటాయించాలని కలెక్టర్లకు సూచించారు. టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇప్పటికే నిర్మాణాలు చేపట్టిన చోట నిర్ణీత గడువులోపు పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు. కంటివెలుగు కార్యక్రమం ద్వారా 80 పనిదినాలలో రాష్ట్ర వ్యాప్తంగా కొటిన్నర మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 3854000 మందికి కంటి అద్దాలు అందించడం జరిగిందని వివరించారు. ఇందులో 2146000 మందికి రీడింగ్ అద్దాలు, 1708000 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ పంపిణీ చేశామని అన్నారు. కాగా వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా సూచనలు అందించాలని, పని ప్రదేశాల్లో నీడ, తాగునీరు వంటి వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు హితవు పలికారు. సిపిఆర్ శిక్షణ కార్యక్రమాన్ని అందరికీ అందించేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 84 పల్లె దావఖాణాలు మంజూరు కాగా ఇప్పటికే 5భవనాలు నిర్మాణం పూర్తి చేసినట్లు, 8తుది దశలో ఉన్నట్లు మిగతావి పురోగతిలో నున్నట్లు టెండర్ ప్రక్రియ మిగిలిన వాటిని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్ కుష్బూగుప్తా, డిప్యూటి డియంహెచ్‌ఓ డా. వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి: అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** పొరపాట్లు లేని శుద్దీకరించిన స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపొదించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాత్ర కీలకమైనదని పారదర్శకమైన ఓటరు జాబితా తయారు చేయాలని అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధనపు కలెక్టర్ ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధనపు కలెక్టర్ మాట్లాడుతూ ఒకరు జాబితా రూపొదించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాత్ర చాలా కీలకమైనదని జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారులు, తహశీల్దార్లకు సహకరించాలని తెలిపారు. ఏదైన సమస్య తలెత్తినట్లయితే అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం దిశగా కృషి చేయాలని తెలిపారు. బూత్ లెవల్ ఏజేంట్‌లను నియమించాలని, మండల స్థాయి, బూత్‌స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.సత్యనారాయణ (టిడిపి), పి.నర్సిరెడ్డి (సిపిఎం), పి. లింగస్వామి (బిజెపి), ఎస్.కె. మోయిన్ (ఎంఐఎం), బి. పిచ్చయ్య (టిఆర్ఎస్), రవీందర్ (ఆప్), వి. యాదగిరి (బి.ఎస్.పి), కలెక్టర్ కార్యాలయం సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఎన్నికల డిటి. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**మాడ్గులపల్లి, మే 23 ప్రభాతవార్త**

రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులైజేషణ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జూనియర్ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం జూనియర్ కార్యదర్శులు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎంపికి పోకల శ్రీవిద్యరాజుతో కలిసి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రొహిబిషన్ పీరియడ్ పెట్టడం జరిగిందన్నారు.నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రెగ్యులర్ ప్రకటన చేయడం కార్యదర్శుల కుటుంబాల్లో వెలుగులు నింపి వీరి జీవితాలకు బంగారు బాటలు వేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. పంచాయితీ కార్యదర్శుల కృషి ఫలితంగా తెలంగాణ పల్లెలు ప్రగతి పథంలో నిలిచి జాతీయ స్థాయిలో అవార్డులు పొందం జరిగిందన్నారు.మండలంలో పనిచేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ దండ జితేందర్ రెడ్డి, ఎంపిపి, ఎంపిఓ రవికుమార్, మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు షేక్ ఆసిన్‌తోపాటు మండలంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.